



TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 148 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | ఆదివారం 03 నవంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## దెబ్బతిన్న వ్యవస్థలను పునరుద్ధరించాలి:

# వీసీలతో సీఎం రేవంత్‌రెడ్డి

- కొత్తగా నియమితులైన వీసీలతో సీఎం సమావేశం
- వర్సిటీల విశ్వాసం పెంచేలా పని చేయాలని సీఎం సూచన
- వ్యవస్థల పునరుద్ధరణకు ఏం చేయాలో అధ్యయనం చేయాలన్న సీఎం



శాసనసభ / హైదరాబాద్ : కొంతకాలంగా యూనివర్సిటీలపై నమ్మకం సన్నగిల్లుతోందని, మళ్లీ విశ్వాసం పెంచేలా పని చేయాలని కొత్త వీసీలను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలను పూర్తిగా ప్రక్షాళన చేసి దెబ్బతిన్న వ్యవస్థలను పునరుద్ధరించాలన్నారు. కొత్తగా నియమితులైన వైస్ ఛాన్సలర్లతో ముఖ్యమంత్రి సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యవస్థల పునరుద్ధరణకు ఏం చేయాలో అధ్యయనం చేయాలని వారికి సూచించారు. ఆయా యూనివర్సిటీల్లో ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర అధ్యయనానికి అవసరమైతే కన్సల్టెన్సీలను నియమించు కోవాలని అన్నారు.వారి సూచనలతో నివేదిక తయారు చేసుకోవాలన్నారు.ఒత్తిళ్ల ప్రభావంతో వీసీలను నియమించ లేదని, ప్రతిభ, సామాజిక సమీకరణాలనే పరిగణలోకి తీసుకుని వీసీలను నియమించామని సీఎం స్పష్టం చేశారు. వీసీలు బాగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని విజ్ఞప్తి చేశారు. తప్పులు చేస్తే మాత్రం ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.మంచిపని చేయడానికి వైస్ ఛాన్సలర్లకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. గతంలో వీసీలను విద్యార్థులు ఎంతోకాలం గుర్తు పెట్టుకునేవారని,విశ్వవిద్యాలయాల్లో డ్రగ్స్, గంజాయి విక్రయాలపై దృష్టి పెట్టాలని సూచించారు. అవసరమైతే విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు.

## నేను చాలా దేశాలు తిరిగాను కానీ

# ఇంత లగ్జరీ చూడలేదు



- రుషికొండ ప్యాలెస్ ను పరిశీలించిన చంద్రబాబు
- చాలా ఆశ్చర్యంగా ఉందని వెల్లడి
- లగ్జరీ అదిరిపోయిందని వ్యాఖ్యలు
- ఎక్కడ్నించి చూసినా సీ వ్యూ కనిపించేలా కట్టారని వివరణ
- ఇలాంటి లగ్జరీని కలలో కూడా ఊహించలేమన్న చంద్రబాబు

అమరావతి / శాసనసభ : ఏపీ సీఎం చంద్రబాబు ఇవాళ విశాఖలో రుషికొండ భవనాలను పరిశీలించారు. అనంతరం అక్కడే మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రుషికొండపై కట్టిన భవనాలు చూశాక ఆశ్చర్యం, ఉద్వేగం కలిగాయని పేర్కొన్నారు. టూరిజం డెవలప్ మెంట్ కోసమే ఈ భవనాలు నిర్మించినట్టు గత ప్రభుత్వంలో అనేకసార్లు చెప్పారని, కానీ ఢిల్లీ పెద్దలు వచ్చినప్పుడు విశాఖలోని నేవీ అతిథి గృహంలోనే బస చేస్తుంటారని తెలిపారు. మరి ఎందుకు, ఎవరి కోసం రుషికొండ భవనాలు కట్టినట్టు? అని ప్రశ్నించారు. ఒక వ్యక్తి స్వార్థం కోసమే రుషికొండ ప్యాలెస్ కట్టారని ఆరోపించారు.

మిగతా »»4లో

## మంత్రులు, ఎమ్మెల్యేలు

# స్వేచ్ఛగా పనిచేస్తున్నారు

- నవంబరు 5న జరిగే పీసీసీ సమావేశంలో రాహుల్‌గాంధీ
- 'ప్రధాని మోదీ ఎప్పుడూ వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నం చేయరు
- కాంగ్రెస్ ప్రభుత్వం సజావుగా నడుస్తోంది




శాసనసభ / హైదరాబాద్ : నవంబరు 5న జరిగే పీసీసీ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పాల్గొంటారని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే కులగణనపై రాహుల్‌గాంధీ వివరాలు తీసుకుంటారని వెల్లడించారు.శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడారు."ప్రధాని మోదీ ఎప్పుడూ వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నం చేయరు.

మిగతా »»2లో

## ఆ బాంబు రెండు మూడు

# రోజుల్లో పేలుతుంది



2

- ప్రతిపక్ష నేతలు మీడియా దృష్టిని ఆకర్షించేందుకు ఏదో ఒకటి మాట్లాడతారని..
- అవన్నీ టీ కప్పులో తుపాను లాంటివని
- నేను పేలుతుందన్న బాంబు ఇంకా తుస్సు కాలేదు..
- రెండు మూడు రోజుల్లో ఆ బాంబు ఏంటో మీరే చూస్తారు

శాసనసభ / హైదరాబాద్ : రానున్న నాలుగేళ్లపాటు రేవంత్ రెడ్డినే తెలంగాణ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలను చిట్ చాట్‌లో జర్నలిస్టులు ప్రస్తావించగా.. ప్రతిపక్ష నేతలు మీడియా దృష్టిని ఆకర్షించేందుకు ఏదో ఒకటి మాట్లాడతారని.. అవన్నీ టీ కప్పులో తుపాను లాంటివని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## పెరుగుతున్న టెన్షన్

# డేంజర్ బెల్స్..!!



2

ఢిల్లీ / శాసనసభ : మహారాష్ట్రలో పోలింగ్ కు కౌంట్ డౌన్ కొనసాగుతోంది.నామినేషన్ల ప్రక్రియ పూర్తయిన తరువాత ముఖ్య నేతల్లో టెన్షన్ మొదలైంది.రెండు కూటముల మధ్య ఇక్కడ ప్రధానంగా పోటీ కనిపిస్తోంది.ఇదే సమయంలో ఈ రెండు కూటముల్లోనూ దాదాపు 50 మంది రెబల్స్ బరిలో ఉన్నారు. ఈ నెల నాలుగో తేదీ నామినేషన్ల ఉప సంహరణకు తుది గడువు. వీరి ని బుజ్జగించేందుకు ముఖ్య నేతలు చివరి ప్రయత్నాలు చేస్తున్నారు.

## సీఎం రేవంత్ పాలన పట్టాలు తప్పిందనడానికి

# ఇంతకంటే నిదర్శనం ఏముంది?




2

శాసనసభ / హైదరాబాద్ : బెటాలియన్ పోలీస్ కానిస్టేబుళ్లు, వారి కుటుంబసభ్యుల నిరసన సెగలు చల్లారకముందే ఇప్పుడు హోంగార్డుల భార్యలు ఆందోళనలకు దిగారు.తమ సమస్యలను పరిష్కారం కోరుతూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్‌లోని ధర్నా చౌక్ వద్ద వద్ద నిరసన దీక్ష చేపట్టారు.హోంగార్డుల ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని.. జీతాలను సరైన సమయానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ క్రమంలో అప్రమత్తమైన పోలీసులు హోంగార్డుల భార్యల ను అరెస్టు చేసి తరలించారు. ఈ క్రమంలో ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పోరాడి సాధించుకున్న తెలంగాణలో..

# మళ్లీ ఎమర్జెన్సీ రోజులు

- ఇందిరమ్మ రాజ్యంలో
- ప్రశ్నిస్తే కేసులు.
- హక్కులను అడిగితే బెదిరింపులు..
- పోరాడితే సస్పెన్షన్లు...
- ఇది నియంతృత్వ రాజ్యం..నిర్బంధాన్ని నిర్మిస్తున్న ప్రభుత్వం..

2



## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో

# ప్రభుత్వం పనిచేస్తోంది

2



శాసనసభ / హైదరాబాద్ : కోటి మంది మహిళలను ఆర్థికంగా బలంగా చేయడానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తెలిపారు.ప్రతి మహిళను స్వయం సహాయ సంఘాల్లో చేర్చే దిశగా అధికారులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. డిసెంబర్ తొలి వారంలో ఇందిరా మహిళా శక్తి పథకానికి సంబంధించిన వారోత్సవాలు జరగనున్నాయని పేర్కొన్నారు.మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా వడ్డీ రహిత రుణాలు అందించే ప్రక్రియను మరింత చురుకుగా చేయాలని గ్రామ బ్యాంకర్లతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. శనివారం, సచివాలయంలో డీఆర్డీఓలతో మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వచ్చే ఐదు నెలల్లో చేపట్టాల్సిన పనులపై నివేదిక కోరారు.

## ఆ బస్ ఛార్జీలను

# తగ్గించిన టీజీఎస్‌ఆర్టీసీ



శాసనసభ / హైదరాబాద్ : పవిత్ర కార్తీక మాసం ఆరంభమైన నేపథ్యంలో.. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రఖ్యాత శైవ క్షేత్రాలన్నీ భక్తులతో కిటకిట లాడుతున్నాయి.తెల్లవారు జాము నుంచే పలు ఆలయాల్లో భక్తులు బారులు తీరి నిల్చున్నారు. భక్తి ప్రపత్తులతో దీపాలను వెలిగించి పూజలు చేస్తోన్నారు.ఏకాదశి, సోమ, శనివారాల్లో ఉపవాసాన్ని పాటించడం ఆనవాయితీగా వస్తోంది. తెల్లవారు జామున, సాయంత్ర వేళల్లో ఆలయాల్లో దీపాలను వెలిగిస్తుంటారు భక్తులు.

మిగతా »»2లో

# మూడేళ్ల బాలికపై

# హత్యాచారం..

బాధిత కుటుంబాన్ని పరామర్శించనున్న హోంమంత్రి

2



( మొదటి పేజీ తరువాయి )

## పోరాడి సాధించుకున్న తెలంగాణలో.. మళ్లీ ఎమర్జెన్సీ రోజులు: కేటీఆర్

పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామిక తెలంగాణలో మరోసారి ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెల్లవారే రోజులొచ్చాయని విమర్శించారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హక్కులను అడిగితే బెదిరింపులకు పాల్పడుతారని, పోరాడితే సస్పెన్షన్లు చేస్తారని మండిపడ్డారు. ఇది నియంతృత్వ రాజ్యమని, ప్రభుత్వం నిర్బంధాన్ని నిర్మిస్తున్నదని చెప్పారు.పోరాటం తెలంగాణకు కొత్తకాదని, ఈ మట్టి పొత్తిళ్లలోనే పోరాటం ఉన్నదని తెలిపారు. ఆ సహజత్వాన్ని ఎత్తిపడుతూ నిర్బంధాన్ని ఎదురిస్తామని, ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్ధరణకై పోరాడుతామని చెప్పారు. హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలులో ఉండగా, 13 జిల్లాల్లో అధికారికంగా, 20కిపైగా జిల్లాల్లో అనధికారికంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తున్నది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

"పోరాడి సాధించుకొని..

పదేళ్లు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయి..

ప్రజాస్వామిక తెలంగాణలో..

మళ్లీ ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెలంగాణ తెల్లవారే రోజులొచ్చాయి..

పోరాటం తెలంగాణకు కొత్తకాదు..ఈ మట్టి పొత్తిళ్ళలో పోరాటం ఉన్నది..

ఆ సహజత్వాన్ని ఎత్తిపడుతూ నిర్బంధాన్ని ఎదురిస్తాం..

ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్దరణకై పోరాడుతాం."

## మూడేళ్ల బాలికపై హత్యాచారం..

తిరుపతి జిల్లా వడమాలపేట మండలం ఏఎం పేట ఎస్టీ కాలనీలో అత్యాచారం, హత్యకు గురైన చిన్నారి కుటుంబాన్ని హోంమంత్రి అనిత ఆదివారం పరామర్శించనున్నారు .అభం శుభం తెలియని చిన్నారికి చాక్లెట్లు ఆశ చూపి దారుణానికి పాల్పడిన నిందితుడిని చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామని బాధిత కుటుంబాన్ని కలిసి స్వయంగా ఆమె భరోసా అందించనున్నారు . మృతి చెందిన బాలిక కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ. 10లక్షల ఎక్స్ గ్రేషియా చెక్ ను అందజేయనున్నారు.తిరుపతి జిల్లా వడమాలపేటలో మూడున్నరేళ్ల చిన్నారి హత్యాచారంపై ఘటనపై విచారం వ్యక్తం చేశారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఈ ఘటనలో నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. వడమాల పేట మండలం ఎఎంపురం గ్రామ చిన్నారి హత్యాచారానికి గురైన బాలిక కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలుపుతూ.. రూ.10 లక్షలను బాధిత కుటుంబానికి అందచేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ను ఆదేశించారు సీఎం చంద్రబాబు.. ఇక, రేపు మధ్యాహ్నం రాష్ట్ర హోం మంత్రి బాధిత కుటుంబానికి 10 లక్షల రూపాయల చెక్కును అందజేయనున్నారు.

## మంత్రులు, ఎమ్మెల్యేలు స్వేచ్ఛగా పనిచేస్తున్నారు: మహేశ్‌కుమార్‌గౌడ్

కానీ, విమర్శలను కూడా రాహుల్‌గాంధీ పాజిటివ్‌గా తీసుకుంటారు. కులగణన కోసం కనెక్టింగ్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేశాం. ఎమ్మెల్యేలు ఇన్‌ఛార్జిలుగా వెళ్లారు. కులగణన విషయంలో రాహుల్‌గాంధీ చిత్తశుద్ధితో ఉన్నారు. వంచించిన కేసీఆర్‌ను దించి ప్రజలు మాకు అధికారం కట్టబెట్టారు. సీఎం, మంత్రులు, పార్టీ నేతలు ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలు కోరుకున్న విధంగా ప్రజా పాలన అందిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు స్వేచ్ఛగా పనిచేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సజావుగా నడుస్తోంది. మహేశ్వర్‌రెడ్డికి బీజేఎల్పీ నాయకుడిగా భాజపాలో దక్కుతున్న గౌరవమేంటో ఆలోచించుకోవాలి. భాజపా కార్యాలయంలో ఆయనకు కుర్చీలేదు, ఒక స్థానం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రజాస్వామిక స్వేచ్ఛ.. ఏ ఇతర పార్టీలోనూ లేదు. భాజపాలో అంతకన్నా లేదు" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

## పెరుగుతున్న టెన్షన్ - డేంజర్ బెల్స్..!!

**బరిలో రెబల్స్**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం ఊపందుకుంది. రెండు కూటముల నుంచి ఇప్పటికే స్టార్ క్యాంపెయినర్లు రంగంలోకి దిగారు. సోమవారం నుంచి ప్రచారం మరింత హీటెక్కటం ఖాయంగా కనిపిస్తోంది. రెండు కూటములు తమ మేనిఫెస్టోలకు పదును పెడుతున్నాయి. రెండు కూటముల నుంచి పోటీలో ఉన్న రెబల్స్ విషయం మాత్రం ఆందోళన పెంచుతోంది. నామినేషన్ల ఉపసంహారణకు నవంబర్ 4 చివరి తేదీగా ఉన్న నేపథ్యంలో వారిని ఒప్పించడానికి ఇప్పుడు ముఖ్య నేతలు తమ వంతు ప్రయత్నాలు ముమ్మరం చేసారు.

**ముఖ్య నేతలకు పరీక్ష**

అంధేరి ఈస్ట్ నుంచి మాజీ ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ ప్రదీప్ శర్మ భార్య స్వికృతి శర్మ శివసేన రెబల్ గా పోటీలో ఉన్నారు. సీటు దక్కకపోవటంతో రెబల్ గా నామినేషన్ వేసారు. ఇక్కడి నుంచి బీజేపీ నేత ముర్జీ పటేల్‌ను రంగంలోకి బీజేపీ కూటమి బరిలోకి దించింది. దీంతో, షిండే టీం వారిని ఒప్పించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ స్వికృతి శర్మ నో చెబుతున్నారు. బీజేపీకి చెందిన దాదాపు 10 మంది అభ్యర్థులు తిరుగుబాటు చేసి షిండే వర్గానికి చెందిన శివసేన అభ్యర్థుల కు పోటీగా నామినేషన్లు దాఖలు చేసారు. డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్వయంగా రెబల్ నేతలను ఒప్పించే పనిలో ఉన్నారు. అజిత్ పవార్ గ్రూపు ఎన్‌సీపీ ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంటోంది.

**చివరి ప్రయత్నాలు**

ఇక, అటు మహా వికాస్ అఘాడీ సైతం రెబల్స్ పోరు ఎదుర్కోంటోంది. కాంగ్రెస్ నుంచి నలుగురు రెబల్స్ గా నామినేషన్లు దాఖలు చేసారు. ప్రస్తుతం రెబల్ నేతలకు నచ్చజెప్పేందుకు ఆ పార్టీ శ్రేణులు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి చెందిన శివసేన తిరుగుబాటు నేత మన్‌ఖుర్ద్ శివాజీ నగర్ సీటుపై నామినేషన్ దాఖలు చేయడం ద్వారా టెన్షన్ మదలైంది. ఇలా .. రెండు కూటముల నుంచి రెబల్స్ ను విత్ డ్రా చేయించేందుకు అన్ని అస్త్రాలను ముఖ్య నేతలు ప్రయోగిస్తున్నారు. సోమవారం మధ్నాహ్నం తుద గడవు కావటంతో వీరి విషయంలో ఉత్కంఠ పెరిగిపోతోంది. వీరు రెబల్స్ గా బరిలో కొనసాగితే...ఫలితం పైన ప్రభావ పడటం ఖాయంగా కనిపిస్తోంది.ఇక్కడి నుంచి బీజేపీ నేత ముర్జీ పటేల్‌ను రంగంలోకి బీజేపీ కూటమి బరిలోకి దించింది. దీంతో, షిండే టీం వారిని ఒప్పించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ స్వికృతి శర్మ నో చెబుతున్నారు.

## ప్రభుత్వానికి అప్రతిష్ట తీసుకరావొద్దు



**శాసనసభ / హైదరాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వానికి అప్రతిష్ట తీసుకరావొద్దని, 150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ, ధాన్యం కొనుగోళ్ళకు 30 వేల కోట్ల అంచనా వేసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటికే కొనుగోళ్లకై 20 వేల కోట్ల కేటాయించినట్లు ఆయన తెలిపారు. అవసరమయితే అదనపు నిధుల విడుదలకు ప్రభుత్వం సిద్దంగా ఉందని, ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బందులు సృష్టించవద్దన్నారు. ప్రభుత్వం, రైస్ మిల్లర్లు పరస్పరం తోడ్పాటు నందించుకోవాలని ఆయన అన్నారు.ధాన్యం కొనుగోలు లో మిల్లర్ల సహకారం తప్పనిసరి అని ఆయన అన్నారు. సియంఆర్ ప్రభుత్వానికి చేరగానే బ్యాంక్ గ్యారంటీ వాపస్ అని, కలెక్టర్లు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలన్నారు.మిల్లర్ల డిమాండ్ మేరకు మిల్లింగ్ చార్జీల పెంపు చేసినట్లు ఆయన తెలిపారు. సన్నాలకు 10 నుండి 50 రూపాయలకి, దొడ్డు రకానికి 10 నుండి 40 రూపాయల పెంపు చేసినట్లు, 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిలువకు గోడౌన్ ల ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొట్టమొదటి సారిగా సన్నాలకు 500 బోనస్ ఇస్తున్నామన్నారు. ఇది చారిత్రాత్మక నిర్ణయమని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చారు. అకాల వర్షాలతో రైతులు నష్టాల బారిన పడొద్దని, ప్రభుత్వం నిర్ణయించిన 7,572 కొనుగోలు కేంద్రాలు తక్షణమే ప్రారంభించాలన్నారు. ఇప్పటికే 4,598 కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు పూర్తి అయ్యేంత వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమస్యలు ఉత్పన్నమైతే నేరుగా సంప్రదించండన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్.

## నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణం: టికెట్ ధరలు ఎంతంటే?



**శాసనసభ / హైదరాబాద్ :** ప్రకృతి ప్రేమికులు, పర్యాటకులు ఎంతగానో ఎదురుచూస్తున్న నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం వరకు బోటు ప్రయాణం అందుబాటులోకి వచ్చింది. కార్తిక మాసం తొలి రోజున తెలంగాణ పర్యాటక శాఖ ప్రారంభించింది.గత ఐదేళ్లుగా ప్రణాళికలు వేసినప్పటికీ.. నాగార్జున సాగర్‌లో సరైన స్థాయిలో నీరు లేకపోవడం, కరోనా మహమ్మారి తదితర కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది. ఇటీవల విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో కృష్ణా నదిలో భారీగా నీరు వచ్చి చేరింది. దీంతో శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్ వరకు గరిష్ట స్థాయిలో నీటి లభ్యత ఉంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ లాంచీ ప్రయాణాన్ని ప్రారంభించింది. దాదాపు 120 కిలోమీటర్ల దూరం ఉండే ఈ ప్రయాణానికి మొదటి రోజు రాష్ట్రంతోపాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివచ్చారు.నాగార్జున సాగర్ నుంచి నందికొండ మీదుగా ఏలేశ్వరం, సలేశ్వరం, తూర్పు కనుమలు, నల్లమల అటవీ ప్రాంత అందాలను వీక్షించేలా లాంచీ ప్రయాణానికి శ్రీకారం చుట్టింది తెలంగాణ పర్యాటక శాఖ. మరొక మార్గంలో నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ సేవలను కూడా పర్యాటకాభివృద్ధి సంస్థ అందుబాటులోకి తీసుకొచ్చింది. కొల్లాపూర్ మండలం సోమశిల తీరంలో 120 మంది ప్రయాణించేలా ఏసీ లాంచీని అధికారులు శనివారం ప్రారంభించారు. అక్కడ్నుంచి శ్రీశైలం వరకు 120 కిలోమీటర్ల మేర 7 గంటలపాటు ఈ ప్రయాణం ఉంటుంది. లాంచీ ప్రయాణానికి పెద్దలకు రూ. 2 వేలు, పిల్లలకు రూ. 1600గా టికెట్ ధరలను నిర్ణయించారు.నాగార్జున సాగర్ డ్యాంలో నీటి మట్టం 575 అడుగులు ఉన్నంత వరకు, ప్రయాణికుల రద్దీని బట్టి శ్రీశైలానికి లాంచీలు నడుపుతామని పర్యాటక శాఖ అధికారులు తెలిపారు. పర్యాటకుల డిమాండ్ మేరకు నాగార్జున సాగర్ టూ శ్రీశైలం లాంచీ ప్రయాణాన్ని ప్రారంభించాం. శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవాలయాన్ని దర్శించుకుని రెండో రోజే మళ్లీ సాగర్‌కు తిరుగు ప్రయాణం అయ్యేలా ఏర్పాటు చేశామని అధికారులు వెల్లడించారు.

## తెలంగాణ రాష్ట్ర పండుగగా 'సదర్': సర్కారు జీవో జారీ



**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో యాదవ సోదరులు ఎంతో ఘనంగా నిర్వహించే సదర్ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ఇకపై సదర్ వేడుకలను రాష్ట్ర పండుగగా జరగపనున్నారు.సదర్ సమ్మేళనానికి రాష్ట్ర పండగ హోదా కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం తాజాగా జీవో జారీ చేసింది. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో ఈ సదర్ సమ్మేళనాన్ని యాదవ సోదరులు ఎంతో ఘనంగా నిర్వహిస్తారు.తెలంగాణలోని ఇతర జిల్లాల్లో కూడా సదర్ వేడుకలను నిర్వహిస్తున్నారు. దీపావళి తర్వాత రెండో రోజు యాదవ కులస్తులు ఈ సదర్ వేడుకలను నిర్వహిస్తారు. జంట నగరాల్లో ప్రతి సంవత్సరం అత్యంత ఘనంగా సదర్ సమ్మేళనాన్ని నిర్వహిస్తారు. సిటీలోని ముషీరాబాద్ లో నిర్వహించే పెద్ద సదర్ చాలా ఫేమస్. యాదవుల తమ వద్ద గల దున్నపోతుల్లో బలమైన దున్నపోతులను అందంగా అలంకరించి ఈ పండగలో ప్రదర్శిస్తారు. దున్నపోతుల కు పూల దండలు, గజ్జలు, ముత్యాల మాలలు, పసుపు, కుంకుమలు, పట్టు పరదాలతో అందంగా రెడీ చేసి.. మెయిన్ సెంటర్లు, ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. యాదవులకు ప్రత్యేకమైన డవక్–దన్కీ–దన్ స్పెషల్ బ్యాండ్ తో దున్నపోతుల చుట్టూ స్టెప్పులు వేస్తూ సంబరాలు చేసుకుంటారు. దున్నపోతులతో కుస్తీ పడుతూ విన్యాసాలు, డ్యాన్సులు చేయిస్తారు. ఇది సదర్ కు స్పెషల్ అట్రాక్షన్. పెద్ద ఎత్తున యువతతోపాటు చిన్నా పెద్దా అంతా కలిసి ఎంతో ఉత్సాహంగా ఈ పండగను జరుపుకుంటారు.కాగా, ఇటీవల జరిగిన సదర్ సమ్మేళన్ కార్యక్రమ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న విషయం తెలిసిందే. ఆ సమయంలనే సదర్ ఉత్సవాలను రాష్ట్ర పండగగా నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం జీవో జారీ చేయడం గమనార్హం. దీంతో ఇక నుంచి తెలంగాణ రాష్ట్రంలో సదర్ ఉత్సవాలు రాష్ట్ర పండగగా నిర్వహించనున్నారు.ూా

## కురుమూర్తి జాతరకు హైదరాబాద్ నుంచి స్పెషల్ బస్సులు..



**శాసనసభ / హైదరాబాద్ :** కురుమూర్తి జాతరకు వెళ్లే భక్తులకు తెలంగాణ ఆర్‌టీసీ ఓ శుభవార్తను అందించింది. కురుమూర్తి జాతరకు హైదరాబాద్ నుంచి స్పెషల్ బస్సులను నడపనున్నట్లు అధికారులు తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపురం గ్రామ సమీపంలో కొలువైన శ్రీ కురుమూర్తి స్వామి వారి బ్రహోత్సవాలు నేటి నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల ఈనెల (నవంబర్) 18 వరకు ఎంతో వైభవంగా జరగనున్నాయి. ఈ జాతరకు సుమారు 10 లక్షల మంది భక్తులు పాల్గొననున్నట్లు తెలిపారు.ఈ జాతరకు వెళ్లే భక్తుల కోసం తెలంగాణ ఆర్టీసీ ఓ గుడ్‌న్యూస్‌ను మోసుకొచ్చింది. హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు ఆర్‌టీసీ అధికారులు తెలిపారు. పాలమూరు జిల్లాలోని వెలసిన కురుమూర్తిస్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఒక్క ఉమ్మడి పాలమూరు జిల్లానుంచే కాకుండా తెలంగాణ, ఆంధ్రా, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకోనేందుకు తరలి రానున్నారు.

900 ఏళ్ల చరిత్ర కలిగిన జాతర..జాతరలో ప్రధాన ఘట్టమైన ఉద్దాల ఉత్సవం నవంబర్ 8వ తేదిన ఉంటుంది. ఈ నెల 7వ తేది నుంచి 9వ తేది వరకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈక్రమంలో ఆయా రోజుల్లో ప్రత్యేక బస్సులను హైదరాబాద్ నుంచి ఏర్పాటు చేయనునట్లు అధికారులు తెలిపారు. ఎమ్‌జిబిఎస్ నుంచి ఆరాంఘర్, మహబూబ్‌నగర్ మీదుగా జాతరకు బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉండనున్నాయి. ఈ స్పెషల్ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ అవకాశం కూడా ఉంది.భక్తులు, ప్రయాణికులు టికెట్ల బుకింగ్ కోసం https://tgsrtcbus.in వెబ్‌సైట్‌ను సంప్రదించగలరు. దాదాపు 500 మంది పోలీసులతో జాతర ప్రాగణంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

( మొదటి పేజీ తరువాయి )

## ఆ బస్ ఛార్జీలను తగ్గించిన టీజీఎస్ఆర్టీసీ

తులసికి ప్రత్యేక పూజలు చేస్తారు. గోవులను పూజిస్తారు. ఈ మాసంలో పరమశివుడికి ఆవు పాలతో అభిషేకించి, జాజిపూలతో పూజించితే శివస్థానాన్ని పొందుతారని ప్రశస్తి.పవిత్ర కార్తీక మాసంలో నదుల్లో పుణ్యస్నానాలను ఆచరించడం, దైవదర్శనం చేసుకోవడం వల్ల రెట్టింపు ఫలితం కలుగుతుందని భక్తుల నమ్మకం. రోజుకొకటి చొప్పున కార్తీక పురాణంలో ఉండే 30 అధ్యాయాలను పారాయణం చేయడం శుభప్రదంగా భావిస్తారు. శైవక్షేత్రాల్లో కార్తీక పురాణాన్ని పారాయణం చేస్తారు.కార్తీక మాసాన్ని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు రాష్ట్రంలోని ప్రఖ్యాత శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులను నడిపించనున్నారు.దీనిపై టీజీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ సమీక్ష నిర్వహించారు. కార్తీక మాసం, శబరిమల ఆపరేషన్స్ సంస్థకు ఎంతో కీలకమైనవని, భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఆది, సోమవారాల్లో శైవక్షేత్రాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని,ఈ నెల 15వ తేదీన కార్తీక పౌర్ణమి నేపథ్యంలో తమిళనాడులోని అరుణాచలానికి ప్రత్యేక ప్యాకేజీని అందిస్తున్నామని సజ్జనార్ తెలిపారు.ఈ ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను https://tgsrtcbus.in వెబ్‌సైట్‌లో చేసుకోవచ్చని చెప్పారు.అద్దె ప్రాతిపదికన నడిపించే ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించినట్లు సజ్జనర్ తెలిపారు. పల్లె వెలుగు కిలోమీటర్‌కు రూ.11, ఎక్స్ ప్రెస్ రూ.7, డీలక్స్ రూ.8, సూపర్ లగ్జరీ రూ.6, రాజధాని రూ.7 మేర తగ్గించినట్లు పేర్కొన్నారు. శబరిమల, శుభముహుర్తాలకు అద్దెకు ఆర్టీసీ బస్సులను బుకింగ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నేను చాలా దేశాలు తిరిగాను కానీ ఇంత లగ్జరీ చూడలేదు: సీఎం చంద్రబాబు

బాత్ టబ్ కోసం రూ.36 లక్షలు ఖర్చు చేశారని, గజపతి బ్లాక్ లో ఆఫీస్ కాంప్లెక్స్ కట్టారని వివరించారు. వీళ్లకు ఎక్కడ్నించి చూసినా సముద్రం వ్యూ కనిపించాలని, ఆ మేరకే భవనాలు కట్టారని చంద్రబాబు వెల్లడించారు. తన ప్యాలెస్ లన్నింటిలోకి ఇక్కడే అదిరిపోయే లగ్జరీ కనపడాలని కట్టించుకున్నట్టుందని వ్యాఖ్యానించారు. రుషికొండ భవన సముదాయంలోని కళింగ బ్లాక్ లో 300 మంది పట్టే కాన్ఫరెన్స్ హాల్ కట్టారని తెలిపారు. "రాజులు కూడా ఇలాంటి ఆఫీసులు కట్టుకుంటారని నేను అనుకోవడంలేదు... వాళ్లకు ఇన్ని తెలివితేటలు లేవు. ఆ కారిడార్ చూస్తుంటే అమెరికా వైట్ హౌస్ లో కూడా అలాంటిది ఉండదేమో అనిపించింది. మన రాష్ట్రపతి భవన్ లోనూ లేదు... రాష్ట్రపతి భవన్ లో ఉన్నది చిన్న కారిడారే... మేం ఢిల్లీ వెళ్లినప్పుడు చూస్తుంటాం... నాడు బ్రిటీష్ వాళ్లు ప్లాన్ చేశారు కానీ, అది చాలా చిన్న కారిడార్. వాళ్ల పీఏలకు కూడా రూములు కట్టుకున్నారు, పెద్ద కాన్ఫరెన్స్ హాల్ పక్కనే చిన్న కాన్ఫరెన్స్ హాళ్లు కట్టుకున్నారు. ఇప్పుడు గుండె చెదిరిపోయే వాస్తవాలు బయటికి వస్తున్నాయి... ఏకంగా 100 కేవీ సబ్ స్టేషన్, 200 టన్నుల సెంట్రల్ ఏసీ ఏర్పాటు చేశారు. గతంలో షాండ్లియర్లు చూశాం... ఇక్కడ ఫ్యాన్సీ ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. ఇక్కడ పనిచేసే సిబ్బంది, సర్వెంట్ల కోసం ఒక పెద్ద బ్లాక్ కట్టారు. ఇలాంటివి కలలో కూడా ఊహించలేం.నాకు చాలా ఆశ్చర్యం వేస్తోంది. నేను చాలా దేశాలు తిరిగాను కానీ, ఈ దొంగలకు ఇంత ఇన్నోవేషన్ ఎలా వచ్చిందో అర్థం కావడంలేదు. మంచి నీళ్ల మాదిరిగా డబ్బులు ఖర్చు పెట్టారు. అవి వాళ్ల సొంత డబ్బులు కాదు. అన్ని నిబంధనలను ఉల్లంఘించారు. హైకోర్టును, ఎన్జీటీని, కేంద్ర ప్రభుత్వాన్ని కూడా మభ్యపెట్టారు.అధికారులను కూడా మభ్యపెట్టారు. ఇప్పుడవన్నీ కరెక్టుగా విచారణ జరిగితే ఎంతోమంది ఎగిరిపోతారు.ఇతడు ఒక దుర్మార్గుడు ఒక కరడుగట్టిన నేరస్తుడు... అందుకే నేను అనేది ఎస్కోబార్ అని. ఇలాంటి వాళ్లు రాజకీయాల్లో ఉండాలా అనేదానిపై చర్చ జరగాలి. పేదలకు, పెత్తందార్లకు మధ్య యుద్ధం అంటాడు... పేదల పేరు చెప్పి ఇలాంటి విలాసవంతమైన భవనాలు కట్టుకుంటాడు. మనం చేసే పని తప్పా, ఒప్పా అనేది మనస్సాక్షి చెబుతుంది... అలాంటిది మనస్సాక్షిని కూడా లెక్కచేయని పరిస్థితికి వచ్చాడు" అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు.

## సీఎం రేవంత్ పాలన పట్టాలు తప్పిందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏముంది? : హరీశ్‌రావు

మొన్న టీజీఎస్పీ పోలీసుల భార్యలు రోడ్డెక్కితే, నేడు హోంగార్డుల భార్యలు రోడ్డెక్కారని హరీశ్‌రావు అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని, హక్కులను కాపాడాలని ప్రభుత్వాన్ని నిలదీస్తున్నరని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా పోలీసుల ఆందోళనలతో పాటు శాంతి భద్రతలు అడుగంటిన దృశ్యాలే కనిపిస్తున్నాయని అన్నారు. మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలన పట్టాలు తప్పిందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుందని ప్రశ్నించారు.

## ఆ బాంబు రెండు మూడు రోజుల్లో పేలుతుంది: పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

సియోల్ నుంచి వచ్చే లోపే పొలిటికల్ బాంబులు పేలుతాయని చెప్పినప్పటికీ.. ఒకటి, రెండు రోజులు ఆలస్యం కావచ్చన్నారు. నేను పేలుతుందన్న బాంబు ఇంకా తుస్సు కాలేదు.. రెండు మూడు రోజుల్లో ఆ బాంబు ఏంటో మీరే చూస్తారు అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు.తెలంగాణ రాష్ట్రంలో సీఎం మార్పు ఉండదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం ఎవరనేది ఏఐసీసీ నిర్ణయిస్తుందన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అప్పుడు ఏం జరుగుతుందో ఇప్పుడే ఎలా చెప్పగలమని అన్నారు. డిసెంబర్ చివరి నాటికి పంచాయతీ ఎన్నికలు జరగవచ్చునని తెలిపారు.ఆర్థికంగా ఎన్నిక ఇబ్బందులు ఉన్నా.. గ్రీన్ ఛానల్‌లో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ జరుగుతుందన్నారు. లబ్ధిదారుని ఖాతాలోకి నేరుగా నిధులు జమ చేస్తామన్నారు. ప్రారంభంలో లక్ష రూపాయలు అందిస్తామన్నారు. పిల్లర్లు రూ. 1.25, స్లాబ్ కు రూ. 1.75 లక్షలు, ఇళ్లు పూర్తయ్యాక రూ. లక్ష ఇస్తారని చెప్పారు.ఇందిరమ్మ ఇళ్లు లబ్ధి కోసం రేషన్ కార్డు తప్పనిసరి కాదని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ గురించి కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తో మాట్లాడినట్లు తెలిపారు. కేంద్రం నుంచి పూర్తిస్థాయిలో సహకారం అందుతుందనే సంకేతాలు ఇప్పటి వరకు ఉన్నాయన్నారు.నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లను నిర్మించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది


మార్చి నాటికి ఉపాధి హామీ పనుల కోసం రూ.1372 కోట్ల నిధులు ఖర్చు చేయనున్నట్లు మంత్రి భరోసా ఇచ్చారు.మహిళలకు ఉపాధి భరోసా, పంట పొలాలకు బాటలు, పండ్ల తోటల పెంపకం, ఇంకుడు గుంతలు, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, స్వచ్ఛ భారత్ మిషన్ వంటి పథకాలకు సంబంధించి ఉపాధి నిధులు వినియోగించే చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క తెలిపారు. అయితే, క్షేత్ర స్థాయిలో ప్రజల అవసరాలను గుర్తించడం ముఖ్యమని పేర్కొన్నారు. గ్రామ సభల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి, గ్రామ సభలు తప్పనిసరిగా నిర్వహించాలని చెప్పారు. గ్రామస్తుల అభిప్రాయాల ప్రకారమే ఉపాధి పనులు చేపట్టాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో టాయిలెట్లు లేకపోవడం వల్ల ప్రజలకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రతి ఇంట్లో టాయిలెట్ ఉండేలా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. చెక్ డ్యాంల నిర్మాణం, పంట కాలువల్లో పూడికతీత పనుల వేగాన్ని పెంచాలని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఆ పథకాన్ని విజయవంతంగా అమలు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవ రాజన్, కమిషనర్ అనితా రామచంద్రన్, స్పెషల్ కమిషనర్ బీ షఫీయుల్లా తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులు, ఎమ్మెల్యేలు స్వేచ్ఛగా పనిచేస్తున్నారు: మహేశ్‌కుమార్‌గౌడ్




శాసనసభ / హైదరాబాద్ : నవంబరు 5న జరిగే పీసీసీ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పాల్గొంటారని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే కులగణనపై రాహుల్‌గాంధీ వివరాలు తీసుకుంటారని వెల్లడించారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడారు. "ప్రధాని మోదీ ఎప్పుడూ వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నం చేయరు. కానీ, విమర్శలను కూడా రాహుల్‌గాంధీ పాజిటివ్‌గా తీసుకుంటారు. కులగణన కోసం కనెక్టింగ్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేశాం. ఎమ్మెల్యేలు ఇన్‌ఛార్జిలుగా వెళ్తారు. కులగణన విషయంలో రాహుల్‌గాంధీ చిత్తశుద్ధితో ఉన్నారు. వంచించిన కేసీఆర్‌ను దించి ప్రజలు మాకు అధికారం కట్టబెట్టారు. సీఎం, మంత్రులు, పార్టీ నేతలు ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలు కోరుకున్న విధంగా ప్రజా పాలన అందిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు స్వేచ్ఛగా పనిచేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సజావుగా నడుస్తోంది. మహేశ్వర్‌రెడ్డికి బీజేఎల్పీ నాయకుడిగా భాజపాలో దక్కుతున్న గౌరవమేంటో ఆలోచించుకోవాలి. భాజపా కార్యాలయంలో ఆయనకు కుర్చీలేదు, ఒక స్థానం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రజాస్వామిక స్వేచ్ఛ.. ఏ ఇతర పార్టీలోనూ లేదు. భాజపాలో అంతకన్నా లేదు" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

## ప్రమాదకరంగా మారుతున్న ఈ అంటు వ్యాధి.. ప్రతి ఏడాది లక్షల్లో మృత్యువాత




టీబీ అనేది ప్రమాదకరమైన అంటు వ్యాధి. ఈ వ్యాధి ఒకరి నుండి మరొకరికి సులభంగా వ్యాపిస్తుంది. ఈ వ్యాధికి సంబంధించి మన దేశంలో కూడా చాలా మంది టీబీ రోగులు ఉన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవలి నివేదిక ప్రకారం.. భారతదేశంతో సహా ఐదు దేశాలలో అత్యధిక సంఖ్యలో టీబీ రోగులు ఉన్నట్లు గుర్తించారు. ఈ వ్యాధి కోవిడ్ కంటే ప్రమాదకరమైన అంటు వ్యాధిగా చెబుతున్నారు. ఈ వ్యాధిగ్రస్తులు ఇండియాలో 26%, ఇండోనేషియాలో 10%, చైనాలో 6.8%, ఫిలిప్పీన్స్‌లో 6.8%, పాకిస్తాన్‌లో 6.3% మంది ఉన్నారు. గ్లోబల్ ట్యూబర్క్యులోసిస్ రిపోర్ట్ 2024 ప్రకారం.. ఈ వ్యాధి భారం ప్రపంచవ్యాప్తంగా 56 శాతం ఉన్నట్లు గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాధి 55 శాతం మంది పురుషులలో.. 33 శాతం మంది స్త్రీలలో.. 12 శాతం మంది పిల్లలు, యువతలో కనుగొన్నారు. ఇటీవలి WHO నివేదిక ప్రకారం.. 2023లో 8.2 మిలియన్ల మంది ఈ వ్యాధితో బాధపడినట్లు అంచనా వేశారు. టీబీ సంబంధిత మరణాల సంఖ్య 2022లో 1.32 మిలియన్లు ఉండగా.. 2023లో 1.25 మిలియన్లకు తగ్గినట్లు అంచనా వేశారు. 2023లో మధుమేహంతో బాధపడుతున్న వారి సంఖ్య కొద్దిగా పెరిగి 10.8 మిలియన్లకు చేరుకుంది. దీని వల్ల ప్రతి సంవత్సరం లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వ్యాధికి చికిత్స పూర్తిగా సాధ్యమే కానీ.. ఒకసారి ఆలస్యం జరిగితే రోగి చనిపోయే ప్రమాదం ఉంది. అందువల్ల ఎప్పటికీ దగ్గుతూ ఉన్నట్లయితే పరీక్షించి,సరైన చికిత్స చేసుకోవాలి. మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల టీబీ వ్యాధి వస్తుంది. ఒక వ్యక్తి ఈ టీబీ బ్యాక్టీరియాతో సంబంధంలోకి వచ్చినప్పుడు.. ఈ బ్యాక్టీరియా శ్వాస ద్వారా ఆరోగ్యకరమైన వ్యక్తి శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఇది ఊపిరితిత్తులలో స్థిరపడి తీవ్రంగా ప్రభావితమవుతాయి. ఎక్కువగా ఈ బాక్టీరియా వ్యాధి సోకిన వ్యక్తిని సంప్రదించడం ద్వారా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి సోకిన వ్యక్తి దగ్గడం, తుమ్మడం వల్ల ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తాయి.

టీబీ లక్షణాలు:

దగ్గుజి
రక్తం, శ్లేష్మంతో దగ్గు
ఛాతీలో నొప్పి
శ్వాస లేదా దగ్గు సమయంలో నొప్పి
జ్వరం
చలిజి
రాత్రి చెమటలు
బరువు తగ్గడం
తినే కోరికలు లేకపోవడం
అలసిపోయిన అనుభూతి కలిగి ఉండటం.

టీబీ సాధారణ లక్షణం నిరంతర దగ్గు.. కాబట్టి దగ్గు మూడు వారాలు లేదా అంతకంటే ఎక్కువ రోజులు ఉన్నట్లైతే, చెక్ చేసుకుని తప్పనిసరిగా పరీక్ష చేయించుకోవాలి. అలాగే పూర్తి జాగ్రత్తలు తీసుకుని సరైన చికిత్స పొందాలి.

## అడ్మిషన్ల ప్రక్రియ వేగవంతం చేయండి: దామోదర



శాసనసభ /హైదరాబాద్ : రాష్ట్రంలో వైద్యకళాశాలలకు అనుబంధంగా ఏర్పాటైన 15 నర్సింగ్ కళాశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఉన్నతాధికారులను ఆదేశించారు. శనివారం ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో నర్సింగ్ కాలేజీలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా... జనగాం, భూపాలపల్లి, కరీంనగర్, కొడంగల్, ఆసిఫాబాద్, మెదక్, కుత్బుల్లాపూర్, ములుగు, నారాయణపేట, నిర్మల్, రామగుండం, మహేశ్వరం, నర్సంపేట, యాదాద్రిలో ఏర్పాటు చేసిన నర్సింగ్ కాలేజీల్లో అడ్మిషన్ల ప్రక్రియతో పాటు వాటిలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తక్షణ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి అయిన వెంటనే తరగతులను ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమీక్షలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఈ 7 కేసుల్లో మాత్రం కూతురికి ఆస్తిలో వాటా ఉండదు.. ఇది కచ్చితంగా తెలుసుకోవాల్సిన విషయం..!




హిందూ వారసత్వ చట్టం 2005 ప్రకారం కూతురికి కూడా ఆస్తిలో సమాన హక్కు కలిగించినా సుప్రీం కోర్ట్ మాత్రం కూతురికి ఆస్తిపై హక్కు ఉండకూడదనే తీర్మానం ఇచ్చింది. ఐతే స్వీయ అర్జిత, వారసత్వ ఆస్తి రెండిటికి సంబంధించి చట్టపరమైన వివరణ మీద ఇది ఆధారపడి ఉంది. కూతురు తమ తండ్రి ఆస్తిలో వాటాను కలిగి ఉండటం అనేది కీలక మినహాయింపుగా ఉంది. తండ్రి తన స్వీయ అర్జితంగా సంపాదించిన ఆస్తిపై తను కోరుకున్న ఎవరికైనా వీలునామా రాసే అవకాశం ఉంటుంది. అంటే చనిపోయే ముందు తండ్రి తన ఆస్తిని స్పష్టంగా ఎవరికైనా ఇచ్చినట్టు అయితే కూతురు లేదా కొడుకు కూడా దానిపై దావా వేసే అవకాశం లేదు. అలాంటిది ఏది లేనప్పుడు మాత్రం తండ్రి లేదా యజమాని ఆస్తి కూతురు కొడుకు పొందుతారు. ఐతే ఆసి హిందూ వారసత్వం ప్రకరం పంపిణి చేస్తారు. ఐతే వంశ పారపర్యంగా వస్తున్న ఆస్తి మాత్రం కూతురికి ఇచ్చే అవకాశం లేదు. అది కొడుక్కి మాత్రమే చెందుతుంది. ఐతే ఏ తరహా ఆస్తి అయినా లీగల్ డాక్యుమెంట్ అనేది చాలా అవసరం. దస్తావేజు నిలబడాలంటే సరిగా డాక్యుమెంట్ చేయబడాలి. ఐతే తండ్రి ఆస్తి వీలునామా కూతురు పేరు మీద ఉంటే అది కూతురికే చెందుతుంది. కొందరు తమ ఆస్తులను ట్రస్ట్ లకు బదిలీ చేస్తారు. ఐతే ఆ ఆస్తి ఎవరికి చెందుతుంది అన్నది దాని వారసత్వ హక్కులలో ఉంటుంది. ట్రస్ట్ డీడ్ ప్రకారం అధికారాన్ని కలిగి ఉంటారు. చట్టబద్ధంగా విభజన చేయబడిన ఆస్తి లో 2005 లో సవరణకు ముందు ఫ్యామిలీ మధ్య విభజించబడిన ఆస్తి కూతురు భవిష్యత్తుఓ దావా వేయకుండా రక్షించబడుతుంది. ఆస్తి గొడవల్లో అన్న తమ్ముడు అక్క చెల్లి ఇలాంటి గొడవలు లేకుండా ఉండాలంటే వీలునామా ప్రకారం లేదా సమాన హక్కు కింద పంచుకుంటారు.

## దేశంలో కొత్త 'రెంట్ రూల్స్'కి ఆమోదం తెలిపిన కేంద్ర ప్రభుత్వం: ఇక నుంచి అద్దెదారులకు ఈ ఒప్పందం తప్పనిసరి!



శాసనసభ / న్యూఢిల్లీ : భూస్వాములు మరియు అద్దెదారుల మధ్య మెరుగైన సమన్వయం మరియు పారదర్శకతను నిర్ధారించడానికి ఉద్దేశించిన 'మోడల్ టెనెన్సీ యాక్ట్'కు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఇటీవల ఆమోదం తెలిపింది.

ఈ చట్టం యొక్క ప్రధాన లక్ష్యం భూస్వాములు మరియు అద్దెదారుల ప్రయోజనాలను పరిరక్షించడం మరియు అద్దె సంబంధిత వివాదాలను తగ్గించడం. ఈ చట్టాన్ని వివరంగా అర్థం చేసుకొని, ప్రజలకు ఇది ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకుందాం.

**భూస్వామి మరియు అద్దెదారు ఇద్దరికీ ప్రయోజనకరంగా ఉంటుంది**

'నమూనా అద్దె చట్టం' భూస్వామి మరియు అద్దెదారుల ఇద్దరికీ ప్రయోజనకరంగా ఉంటుంది. అద్దెదారులు అకస్మాత్తుగా పెరగడం లేదా ఇంటిని ఖాళీ చేయమని ఒత్తిడి చేయడం వల్ల అద్దెదారులు తరచుగా ఇబ్బంది పడతారు, అయితే అద్దెదారులు తమ ఇంటిని స్వాధీనం చేసుకోవచ్చని భూస్వాములు భయపడుతున్నారు. ఈ కొత్త చట్టం ఈ రెండు సమస్యలను పరిష్కరిస్తుంది. ఇప్పుడు భూస్వాములు ఎటువంటి భయం లేకుండా తమ ఇళ్లను అద్దెకు ఇవ్వగలననే విశ్వాసాన్ని కలిగి ఉన్నారు మరియు అద్దెదారులు కూడా ఏకపక్ష అద్దె పెంపుదల లేదా బలవంతంగా తొలగించడం వంటి సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం లేదు.

**అద్దెదారులకు అగ్రిమెంట్ తప్పనిసరి**

కొత్త చట్టం ప్రకారం, భూస్వామి మరియు అద్దెదారు మధ్య స్పష్టమైన మరియు చట్టబద్ధమైన ఒప్పందం తప్పనిసరి. ఈ ఒప్పందం రెండు పార్టీల హక్కులు మరియు బాధ్యతలను నిర్ణయిస్తుంది. ఈ క్రింది వాటిని స్పష్టంగా వ్రాయాలి:

అద్దె మొత్తం మరియు అది ఎలా చెల్లించబడుతుంది.
రేట్ పెంపు నియమాలు మరియు రేట్లు.
సెక్యూరిటీ డిపాజిట్ మొత్తం.
ఇల్లు ఖాళీ చేయడానికి నియమాలు మరియు సమయ పరిమితి. ఈ ఒప్పందం రెండు పార్టీల మధ్య ఎలాంటి వివాదాల పరిధిని తగ్గిస్తుంది, ఎందుకంటే అన్ని నిబంధనలు ముందుగానే నిర్ణయించబడతాయి.

**సెక్యూరిటీ డిపాజిట్‌పై పరిమితి**

అదనపు ఆర్థిక భారం నుండి అద్దెదారులను రక్షించడానికి ఈ చట్టంలో ఒక ముఖ్యమైన నిబంధన చేయబడింది. ఇప్పుడు భూస్వాములు కొంత పరిమితి వరకు మాత్రమే సెక్యూరిటీ డిపాజిట్ తీసుకోగలుగుతున్నారు. గతంలో, అనేక సార్లు భూస్వాములు భద్రత కోసం భారీ మొత్తాలను డిమాండ్ చేశారు, దీని కారణంగా అద్దెదారులు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొన్నారు. కొత్త చట్టం ప్రకారం, అద్దెదారులు సులభంగా ఇళ్లను అద్దెకు తీసుకునేలా ఈ పరిమితిని నిర్ణయించారు.

**ఇల్లు ఖాళీ చేయడానికి కఠినమైన నిబంధనలు**

చాలా సార్లు భూస్వాములు అద్దెదారులను తమ ఇష్టానుసారం తమ ఇళ్లను ఖాళీ చేయమని బలవంతం చేసేవారు, అయితే ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత ఇది సాధ్యం కాదు. ఒప్పందం ప్రకారం ఇల్లు ఖాళీ చేసే ప్రక్రియ జరుగుతుంది. అద్దెదారు సమయానికి ఇంటిని ఖాళీ చేయకపోతే, ఆ అద్దెదారు నుండి రెట్టింపు అద్దెను వసూలు చేసే చట్టబద్ధమైన హక్కు యజమానికి ఉంటుంది. ఇది భూస్వాములకు భద్రతను అందిస్తుంది, వారు తమ ఇంటిని సమయానికి ఖాళీ చేస్తారు మరియు అద్దెదారులు కూడా ఒప్పందం యొక్క నిబంధనలకు కట్టుబడి ఉంటారు.

**భూస్వామి ఆస్తిలోకి ప్రవేశించడానికి షరతులు**

కొత్త చట్టం భూస్వాములు తమ అద్దెదారుల గోప్యతను గౌరవించవలసి ఉంటుంది. భూ యజమానులు ఇకపై ముందస్తు నోటీసు లేకుండా తమ అద్దెదారుల ఇళ్లలోకి ప్రవేశించలేరు. ఏదైనా కారణం చేత ఇంటి యజమాని ఇంటిలోకి ప్రవేశించవలసి వస్తే, అతను లేదా ఆమె కనీసం 24 గంటల ముందుగా అద్దెదారు నుండి అనుమతి పొందాలి. దీనితో పాటు, అద్దెదారు యొక్క గోప్యత మరియు భద్రతను చూసుకుంటారు.

**ఒక వ్యవస్థీకృత వ్యాపారంగా అద్దెను అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు**

అద్దెను వ్యవస్థీకృత మరియు క్రమబద్ధమైన వ్యాపారంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా తమ ఇళ్లను అద్దెకు తీసుకోవచ్చని భూస్వాములకు విశ్వాసం కలుగుతుంది. దీంతో అద్దె ఇళ్ల ట్రెండ్ పెరగడమే కాకుండా మార్కెట్ లో మరిన్ని ఇళ్లు అద్దెకు అందుబాటులోకి రానున్నాయి. ఇది అద్దె ఇళ్ల సరఫరాను పెంచుతుంది మరియు అద్దె రేట్లకు సమతుల్యతను తెస్తుంది. ఇది వివిధ ఆదాయ సమూహాల ప్రజలకు మెరుగైన ఎంపికలను అందిస్తుంది మరియు విక్రయించబడని ఇళ్లను సరిగ్గా ఉపయోగించుకోవచ్చు.

**రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల పాత్ర**

ఈ నమూనా చట్టం కేంద్ర ప్రభుత్వంచే రూపొందించబడింది మరియు నేరుగా అమలు చేయబడదు. దీన్ని అమలు చేసే బాధ్యతను రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు అప్పగించారు. వారు తమ రాష్ట్ర పరిస్థితిని బట్టి ఈ నమూనా చట్టాన్ని అమలు చేయవచ్చు. వారు కోరుకుంటే, వారు తమ ప్రస్తుత అద్దె చట్టాలలో మార్పులు చేయవచ్చు లేదా ఈ మోడల్ చట్టం ఆధారంగా కొత్త చట్టాన్ని రూపొందించవచ్చు.

**అద్దె వివాదాల పరిష్కారం**

ఈ కొత్త చట్టంలో, భూస్వాములు మరియు అద్దెదారుల మధ్య వివాదాలను పరిష్కరించేందుకు కూడా నిబంధనలు రూపొందించబడ్డాయి. ఇప్పుడు చిన్న చిన్న వివాదాలకు కోర్టుకు వెళ్లాల్సిన పనిలేదు. ఈ వివాదాలను త్వరగా మరియు సులభంగా పరిష్కరించడానికి ప్రత్యేక విధానం ఉంటుంది. ఇది న్యాయ ప్రక్రియపై ఒత్తిడిని తగ్గిస్తుంది మరియు వివాదాలను త్వరితగతిన పరిష్కరిస్తుంది.

## చలికాలంలో తేనె తీసుకుంటే ఆ వ్యాధులు దరి చేరవు.. ముఖ్యంగా దానికి..!



శీతాకాలం మొదలైంది. చలికాలం మన చర్మానికి చాలా హాని కలిగిస్తుంది. ఈ సీజన్‌లో చర్మం పొడిబారి నిర్జీవంగా మారుతుంది. అంతే కాకుండా.. జలుబు, దగ్గు, జ్వరం లాంటి అనేక ఆరోగ్య సమస్యల ప్రమాదం పెరుగుతుంది. వీటిని నివారించడానికి తేనె చాలా ఉపయోగకరంగా ఉంటుంది. చలికాలంలో చర్మంలోని తేమ తగ్గి చర్మం పొడిబారడం వల్ల అనేక చర్మ సమస్యలు వస్తాయి. ఈ సీజన్‌లో శరీరానికి అవసరమైన విటమిన్ డి విటమిన్ కావాలి. లేదంటే.. దీని ప్రభావం చర్మంపై స్పష్టంగా కనిపిస్తుంది. విటమిన్ డి అనేది కరిగే విటమిన్.. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. శీతాకాలంలో తేనెను తీసుకుంటే ఏయే వ్యాధులను దూరం చేసుకోవచ్చో తెలుసుకుందాం.

**జలుబు, దగ్గు నుండి ఉపశమనం పొందుతారు:**
ఒక చెంచా తేనెలో ఒక చెంచా నిమ్మరసం కలిపి తాగడం వల్ల జలుబు, దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతే కాకుండా.. తేనె నిమ్మకాయ కూడా రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. శరీరానికి ఎటువంటి వ్యాధి సులభంగా దరిచేరదు.

**శరీరంలో డిటాక్సిఫికేషన్ ఉంటుంది:**
ఒక కప్పు హెర్బల్ టీలో ఒక చెంచా తేనె కలిపి తీసుకుంటే శరీరంలోని మురికి బయటకు వచ్చి శరీరంలో డిటాక్సిఫికేషన్ జరుగుతుంది.

**బరువు తగ్గడానికి ఉపయోగపడుతుంది:**
తేనె తీసుకోవడం వల్ల కూడా బరువు తగ్గవచ్చు. మీరు బరువు తగ్గాలనుకుంటే ఒక టీస్పూన్ తేనెలో అర టీస్పూన్ దాల్చిన చెక్క పొడిని కలిపి తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

**దంత సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది:**
తేనె తీసుకోవడం వల్ల దంత సమస్యల నుంచి కూడా ఉపశమనం పొందవచ్చు. ఒక చెంచా తేనెలో రెండు చెంచాల యాపిల్ సైడర్ వెనిగర్ కలుపుకుని తాగితే సైనస్ అదుపులో ఉంటుంది.

**చర్మం ఆరోగ్యంగా ఉంటుంది:**
చలికాలంలో చర్మ సంబంధిత సమస్యల ప్రమాదం పెరుగుతుంది. చలికాలంలో చర్మం పొడిబారుతుంది. చలికాలంలో వేడినీటికి బదులు గోరువెచ్చని నీటితో స్నానం చేయడం మంచిది. దీనితో పాటు తేనె తీసుకోవడం వల్ల చర్మ సంబంధిత సమస్యల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.

## ఖాళీ కడుపుతో ఉసిరికాయ తింటే రోగాలు మటుమాయం..!



ఉసిరికాయతో చేసిన ఉసిరి ఊరగాయ, రసం అంటే చాలా మందికి నచ్చుతాయి. ఉసిరి రుచికి మాత్రమే కాదు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఆయుర్వేదంలో కూడా ఉసిరికాయను ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా చెబుతారు. ఉసిరికాయ వినియోగం చర్మం, రోగనిరోధక శక్తి, జీర్ణక్రియ, రక్తంలో చక్కెర, బరువును మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది.

**ఆమ్లా ప్రయోజనాలు:**
మీ రోజును ఆమ్లా షాట్‌తో (ఖాళీ కడుపుతో) ప్రారంభించడం ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఉసిరికాయలో అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, కాల్షియం, ఐరన్, పొటాషియం, ఫ్లేవనాయిడ్స్, ఆంథోసైనిన్ వంటి పోషకాలు ఇందులో లభిస్తాయి. రోజూ ఖాళీ కడుపుతో ఉసిరి తినడం వల్ల మీ శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందుతారు. ఉసిరికాయను ఖాళీ కడుపుతో తినడం వల్ల జరిగే మేలు తెలుసుకుందాం.

**రోగనిరోధక శక్తిని పెంచడంలో మేలు చేస్తుంది:**
ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇందులో నారింజ కంటే ఎనిమిది రెట్లు ఎక్కువ పోషకాలు ఉంటాయి. ఉసిరికాయను ఖాళీ కడుపుతో తినడం వల్ల విటమిన్ సి పెరుగుతుంది. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. అనేక వ్యాధులను దూరంగా ఉంచుతుంది. ఇన్ఫెక్షన్ల నుండి త్వరగా కోలుకోవడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా ఒత్తిడి, మంటను తగ్గించడంలో ఉసిరికాయ సహాయపడుతుంది.

**జీర్ణక్రియకు ప్రయోజనకరం:**
ఆమ్లా జీర్ణ ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందింది. ఖాళీ కడుపుతో ఉసిరికాయ తినడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. ఉసిరిలో ఉండే పీచు పదార్థం మెరుగైన జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది.. ఎసిడిటీ లక్షణాల నుండి కూడా ఉపశమనాన్ని అందిస్తుంది.

**గుండె ఆరోగ్యానికి ప్రభావవంతంగా ఉంటుంది:**
ఉసిరి కొలెస్ట్రాల్ స్థాయిలు మరియు రక్తపోటును తగ్గించడం ద్వారా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఉసిరిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, అమినో యాసిడ్స్ గుండెకు మేలు చేస్తాయి. ఉదయం పూట ఉసిరి రసం తాగడం వల్ల కొలెస్ట్రాల్ సమతుల్యతను కాపాడుకోవడంతో పాటు రక్తపోటును అదుపులో ఉంచుతుంది.

**బరువు తగ్గించడంలో సహాయం చేస్తుంది:**
ఉసిరి బరువు తగ్గడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఉసిరిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు జీవక్రియను పెంచుతాయి. ఉసిరి యొక్క సహజ లక్షణాలు ఆకలిని అణిచివేసేందుకు ఉపయోగపడతాయి. ఉసిరి మీకు చాలా సేపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది.

**చర్మం కోసం:**
ఉసిరిలో విటమిన్ సితో పాటు ఐరన్, కాల్షియం, ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇది చర్మాన్ని ప్రకాశవంతంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. ముడతలను తగ్గించడంలో సహాయపడుతుంది. మచ్చలు, వయస్సు ప్రభావాలను కూడా తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది: ఉసిరి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహంతో బాధపడేవారికి ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.

శాసనసభ

ఆదివారం 03 నవంబర్ - 2024

## ‘పుష్ప 2’లో శ్రీలీల ?.. థియేటర్లు దద్దరిల్లిపోవాల్సిందే అంటోన్న నెటిజన్లు



అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం ‘పుష్ప ది రూల్’ 2021లో విడుదలైన ‘పుష్ప ది రైజ్’ కు సీక్వెల్‌గా వస్తోన్న ఈ సినిమా కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈనేపథ్యంలో ‘పుష్ప 2’కు సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. ఈ భారీ ప్రాజెక్టులో యువ నటి శ్రీలీల భాగమైనట్లు తెలుస్తోంది.సుకుమార్ సినిమా అంటే స్పెషల్ సాంగ్స్‌కు ప్రత్యేక ఆకర్షణ ఉంటుంది. ఇప్పటివరకూ ఆయన తెరకెక్కించిన పలు సినిమాల్లోని.. ‘అ అంటే అమలాపురం’, ‘రింగ రింగా’, ‘జిగేల్ రాణి’ వంటి పాటలు సూపర్‌హిట్ అందుకున్నాయి. ‘పుష్ప ది రైజ్’లోని ‘ఊ అంటావా మావ’ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మాస్ అవతార్‌లో అల్లు అర్జున్, క్లాసీ లుక్‌లో సమంత స్టెప్పులు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ‘పుష్ప ది రూల్’లో కూడా అదేస్థాయిలో ఓ సాంగ్ ఉంటుందని ఇప్పటికే చిత్రబృందం ప్రకటించింది. ఇందులో ఎవరు కనిపించనున్నారనే విషయంలో బాలీవుడ్ నటి శ్రద్ధాకపూర్ తోపాటు పలువురు తారల పేర్లు వినిపించాయి. పారితోషికం కారణంగా శ్రద్ధాకపూర్ ఈ టీమ్‌లో భాగం కాలేకపోయారని సమాచారం. ఈక్రమంలోనే చిత్రబృందం శ్రీలీలను సంప్రదించినట్లు తెలుస్తోంది. ఈమేరకు జరుగుతోన్న ప్రచారంపై నెటిజన్లు స్పందిస్తున్నారు. వీరిద్దరికి డ్యాన్స్‌లో సూపర్ టాలెంట్ ఉంది. కాబట్టి ఈసారి థియేటర్లు దద్దరిల్లిపోవడం పక్కా అనుకుంటున్నారు. మరోవైపు అల్లు అర్జున్ – శ్రీలీల ఇప్పటికే ఓ యాడ్ కోసం వర్క్ చేశారు.ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో ‘పుష్ప’ తీర్చిదిద్దారు. కూలీగా తన ప్రయాణాన్ని మొదలుపెట్టిన పుష్పరాజ్.. ఎర్రచందనం సిండికేట్‌ను శాసించే స్థాయికి ఎలా వెళ్లాడనే ఆసక్తికర అంశాలతో ‘పుష్ప ది రైజ్’ చిత్రీకరించారు. ఆ తర్వాత అతడికి ఎదురైన ఇబ్బందులు ఏమిటి? ఎదుర్కొన్నాడు?‘పుష్ప ది రూల్’ సిద్ధమవుతోంది. రష్మిక కథానాయిక. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఇది నిర్మితమవుతోంది. ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది. డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు.

## దివాళా తీసిన జయసుధ అసలు కారణం తెలుసా,




జయసుధ: ఒక నటనలో అపార చరిత్ర చెన్నై నగరంలో జన్మించిన జయసుధ, అసలు పేరు సుజాత. ఆమె తల్లి జోగా బాయ్ కూడా ఒక ప్రసిద్ధ నటి. చిన్నప్పటి నుంచి జయసుధకు నటన పట్ల ఆసక్తి ఏర్పడింది.13 సంవత్సరాల వయసులో ‘పండంటి కాపురం’ చిత్రం ద్వారా ఆమె సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టింది జయసుధకు గుర్తింపు తెచ్చిన చిత్రం ‘లక్ష్మణ రేఖ’. ఆమె ప్రధాన పాత్రలో కనిపించిన ‘జ్యోతి’ చిత్రంతో, ప్రముఖ దర్శకుడు రాఘవేంద్రరావు రూపొందించిన ఈ చిత్రం ఆమెను స్టార్ హీరోయిన్‌గా నిలబెట్టింది. 1980ల దశకంలో శ్రీదేవి, జయప్రద, జయసుధ వంటి నటీమణులు సిల్వర్ స్క్రీన్‌ను ఆకర్షించారు.హీరోయిన్‌గా నడుమరాయి తరువాత, జయసుధ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా పరిచయమై మంచి విజయం సాధించింది. ఆమెకి బాగా గుర్తింపు వచ్చిన పాత్రలలో హీరోల తల్లి పాత్రలు ఉన్నాయి. సహజ నటనతో కూడిన ఆమె ప్రతిభ ప్రతి పాత్రకు సెట్ అవుతుంది. ఈ క్రమంలో, జయసుధ నిర్మాణ రంగంలో కూడా అడుగులు వేసింది, పలు చిత్రాలను నిర్మించింది కానీ, ఆమె కెరీర్‌లో ఒక సినిమా ఆమెకు తీవ్ర ఆర్థిక నష్టం కలిగించింది. ఆ చిత్రం ‘హ్యాండ్సప్’ అనే కామెడీ క్రైమ్ డ్రామా, నాగబాబు, బ్రహ్మానందం వంటి ప్రముఖులతో రూపొందించబడింది. కానీ, ఈ చిత్రానికి సంబంధించిన ఖర్చులు అధికంగా పెరిగినందున, జయసుధకు అనేక ఆర్థిక సమస్యలు ఎదురయ్యాయి. చిరంజీవి గెస్ట్ రోల్ చేస్తున్నా, 2000లో విడుదలైన ఈ చిత్రం డిజాస్టర్ అయింది, దీనితో ఆమెకు భారీ నష్టం వాటిల్లింది.వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. అయితే, 2017లో జయసుధ భర్త నితిన్ కపూర్ ఆరోగ్య సమస్యల కారణంగా కన్నుమూశారు. ఈ సంఘటన జయసుధ మరియు ఆమె కుటుంబానికి గట్టి వేదనను తెచ్చింది. నితిన్ కపూర్ మరణం తర్వాత, జయసుధ తన పిల్లలపై మరింత దృష్టి పెట్టి, వారిని సమర్థంగా పెంచేందుకు ప్రయత్నిస్తోంది. కుటుంబ బాంధవ్యాలను బలంగా ఉంచి, జీవితాన్ని ముందుకు తీసుకువెళ్ళడం కోసం ఆమె కష్టపడుతోంది ఈ క్రమంలో, జయసుధ జీవితాన్ని కొత్త దిశలో సాగించేందుకు ప్రయత్నిస్తుంది, గతంలో ఎదురైన కష్టాలను అటు వదిలి, తన పాత్రను మరింత బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తుంది. ఆమె సినీ కెరీర్ పట్ల ఉన్న మక్కువ, అలాగే కుటుంబానికి అండగా ఉండాలనే కాంక్ష ఆమెకు ప్రేరణగా మారింది.

## ‘ఫ్యామిలీస్టార్’ ఫొటో ఎడిట్.. ఆగ్రహం వ్యక్తంచేసిన మృణాల్ ఠాకూర్



‘ది ఫ్యామిలీ స్టార్’ పోస్టర్ ఎడిట్ చేసిన ఓ నెటిజన్‌పై నటి మృణాల్ ఠాకూర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది తనకు ఏమాత్రం నచ్చలేదన్నారు.ఇలా చేయడం భావ్యం కాదని ఆమె పేర్కొన్నారు. ఇంతకీ ఆ నెటిజన్ ఏం చేశాడంటే..?దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని సౌఖిన్ (ఇన్‌స్టాగ్రామ్ ఖాతా పేరు) అనే వ్యక్తి ఇన్‌స్టా వేదికగా ఓ ఫొటో షేర్ చేశాడు. ‘ ది ఫ్యామిలీ స్టార్’ దీపావళి (గత ఏడాది దీపావళికి సంబంధించింది) పోస్టర్‌ను అతడు ఎడిట్ చేశాడు. విజయ్ దేవరకొండ స్థానంలో తన ఫొటోని పెట్టి.. మృణాల్‌తో కలిసి టపాసులు కాలుస్తున్నట్లు క్రియేట్ చేశాడు. “దీపావళి ఫొటో ఎడిటింగ్.. బాలీవుడ్ నటి ఫొటోషూట్” అని పేర్కొన్నాడు. ఇది కాస్త మృణాల్ కంట పడింది. దీనిని చూసి ఆమె అసహనానికి గురయ్యారు. వెంటనే ఆ పోస్ట్‌కు రిప్లై ఇచ్చారు. “బ్రదర్.. మీకు మీరే ఎందుకు తప్పుడు భరోసా ఇచ్చుకుంటున్నారు? మీరు చేసిన పని బాగుందనుకుంటున్నారా? ఇది ఏమాత్రం బాలేదు!!” అని తెలిపారు. దీనిపై పలువురు నెటిజన్లు స్పందిస్తూ అతడి తీరుని తప్పుబడుతున్నారు. ఇలా చేయడం కరెక్ట్ కాదని ఆ నెటిజన్‌కు సూచిస్తున్నారు.విజయ్ దేవరకొండ – మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన చిత్రం ‘ ది ఫ్యామిలీ స్టార్’ . పరశురామ్ దర్శకత్వం వహించారు. శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు దీనిని నిర్మించారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తిగా గోవర్ధన్ పాత్రలో విజయ్ దేవరకొండ.. ధనవంతుల అమ్మాయిగా ఇందు పాత్రలో మృణాల్ నటించారు. ఎన్నో అంచనాల మధ్య ఈ ఏడాది ఏప్రిల్ 5న ఇది విడుదలైంది. బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస చిత్రాలు చేస్తున్నారు. ‘పూజా మేరీ జాన్’, ‘హై జవానీ తో ఇష్క్ హోనా హై’, ‘సన్ ఆఫ్ సర్దార్ 2’, ‘తుమ్ హీ హో’ వంటి చిత్రాల్లో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## ఓటీటీలో మొన్న రిలీజైన సాయి పల్లవి మూవీ.. రెండు ప్లాట్‌ఫామ్స్‌లో స్ట్రీమింగ్.. ఎక్కడ చూడాలంటే?



టాలీవుడ్ స్టార్ హీరోయిన్లలో సాయి పల్లవి ఒకరు. ఎలాంటి గ్లామర్ షో లేకుండా విపరీతమైన అభిమానులను సంపాదించుకున్న అతికొద్దిమంది హీరోయిన్లలో ప్రముఖంగా సాయి పల్లవి గురించి చెప్పుకుంటారు.ఇక ఆమె నటించే సినిమాలపై మంచి బజ్ క్రియేట్ అవుతుంది. అలాంటి సాయి పల్లవి రీసెంట్‌గా నటించిన మూవీ అమరన్.

**ముకుంద్ వరదరాజన్ బయోగ్రఫీ**

తమిళ హీరో శివ కార్తికేయన్ హీరోగా, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన లవ్, యాక్షన్, ఫ్యామిలీ, ఎమోషనల్ మూవీ అమరన్. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించిన ఈ సినిమాకు జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. ఆర్మీ మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత కథ ఆధారంగా అమరన్ సినిమాను బయోగ్రాఫికల్ మూవీగా తెరకెక్కించారు.శివ అరూర్, రాహుల్ సింగ్ రాసిన ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్: ట్రూ స్టోరీస్ ఆఫ్ మోడరన్ మిలిటరీ హీరోస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ చాప్టర్ ఆధారంగా అమరన్ సినిమాను చిత్రీకరించారు. ఇందులో ముకుంద్ వరదరాజన్‌గా శివ కార్తికేయన్, ఆయన భార్య ఇందు రెబెకా వర్గీస్‌గా సాయి పల్లవి రియల్ లైఫ్ క్యారెక్టర్ చేసింది.

**నిర్మాతగా కమల్ హాసన్**

అంతేకాకుండా అమరన్ సినిమాకు లోక నాయకుడు కమల్ హాసన్ నిర్మాతగా వ్యవహరించడం విశేషం. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, సోనీ పిక్చర్స్ ఫిల్మ్స్ ఇండియా బ్యానర్‌పై అమరన్ సినిమాను నిర్మించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న థియేటర్లలో విడుదలైంది అమరన్ మూవీ.అమరన్ తమిళం, తెలుగు, కన్నడ, మలయాళ వెర్షన్‌ను డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఓటీటీ స్ట్రీమింగ్ చేయనున్నారని టాక్ నడుస్తోంది.

## చూపులతోనే చంపేస్తున్న జాన్వీకపూర్,





దివంగత నటి శ్రీదేవి కుమార్తెగా సినీ లోకంలో అడుగుపెట్టిన జాన్వీ కపూర్, తన ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. స్టార్ కిడ్‌గా ఎంట్రీ ఇచ్చినప్పటికి, తానేంటో నిరూపించుకునేందుకు ప్రతిఏటా పలు ప్రాజెక్ట్స్‌లో భాగమవుతూ సినిమాల్లో, వెబ్ సిరీస్‌లలో మరియు కమర్షియల్ యాడ్స్‌లలో నటిస్తూ క్రమంగా తనకంటూ ఫాలోయింగ్ సంపాదించుకుంది.ఫుల్ క్రేజీతో ఇండస్ట్రీలో తన స్థానాన్ని ఏర్పరుచుకున్న జాన్వీ, సామాజిక మాధ్యమాల్లో కూడా సునామీ రేపుతోంది.పార్టీలకు స్టైలిష్ అవుట్‌ఫిట్స్‌లో వెళ్లడం, జిమ్ సెంటర్ల దగ్గర పాపరాజీల కెమెరాలకు చిక్కడం వంటి వార్తల్లో ఎక్కువగా కనిపించే జాన్వీ కపూర్, తన గ్లామర్ మరియు అట్రాక్టివ్ ఫోటోలను ఇన్‌స్టాలో పంచుకుంటూ అభిమానులను అలరిస్తోంది. తన టాలెంట్‌తో పాటు లుక్స్‌తో కూడా అభిమానుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదిస్తోంది. ఇటీవల జాన్వీ ‘దేవర’ చిత్రంలో నటించి తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్, దర్శకుడు కొరటాల శివ కాంబోలో తెరకెక్కిన ఈ చిత్రం జాన్వీకి తెలుగులో ఒక బిగ్ బ్రేక్‌గా నిలిచింది.తాజాగా దీపావళి పండగ సందర్భంగా సంప్రదాయ చీరలో ముస్తాబై సోషల్ మీడియాలో జాన్వీ మరింత అందంగా కనిపిస్తూ అభిమానులను ఆకట్టుకుంది. ఆమె తన ఇన్‌స్టా ఖాతాలో పంచుకున్న ఈ ఫోటోలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చీరలో ఆమె అందం అభిమానులను కట్టిపడేస్తోంది. ప్రస్తుతం ఇండస్ట్రీలో భారీ క్రేజీతో దూసుకుపోతున్న జాన్వీ, ‘దేవర పార్ట్ 2”లో కూడా నటించబోతోంది, తద్వారా మరింత మంచి గుర్తింపు తెచ్చుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఇప్పుడు సోషల్ మీడియా ద్వారా తన అందాన్ని పంచుకుంటూ అభిమానులను మెప్పిస్తున్న జాన్వీ కపూర్, ఇటీవల దీపావళి పండుగకు ప్రత్యేకంగా చీరలో అందంగా ముస్తాబైంది. ఈ పండుగ సందర్భంలో ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటోలు, ఆమె అందం మరియు స్టైల్‌ను మరోసారి ఆహ్వానిస్తున్నాయి. మధురమైన చీర కట్టులో ఆమె ప్రత్యేక ఆకర్షణను గమనించిన అభిమానులు, ఆమెకు అమితమైన అభిమానాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## దిల్లీ కెప్టెన్‌గా శ్రేయస్.. హామీ ఇచ్చిన జీఎంఆర్ గ్రూప్!



ఐపీఎల్ మెగా వేలానికి ఉత్కంఠగా ఎదురుచూసిన ఆటగాళ్ల రిటెన్షన్ లిస్ట్ వచ్చేసిన సంగతి తెలిసిందే.గత సీజన్‌లో కోల్‌కతాను ఛాంపియన్‌గా నిలిపిన టీమ్‌ఇండియా స్టార్ ఆటగాడు శ్రేయస్ అయ్యర్‌ను ఆ ఫ్రాంఛైజీ అట్టిపెట్టుకోలేదు. ఐపీఎల్ రిటెన్షన్ లిస్ట్‌లో అవకాశం రాలేదు. దీంతో అతడి ఐపీఎల్ భవిష్యత్తు కాస్త గందరగోళంగా మారింది. శ్రేయస్ ఏ జట్టు తరఫున ఆడతాడనే అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈక్రమంలోనే దీనిపై చిన్న అప్‌డేట్ బయటకొచ్చింది.శ్రేయస్ అయ్యర్ ఐపీఎల్‌లో దిల్లీ క్యాపిటల్స్ తరఫున ఆడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈమేరకు దిల్లీ కాపిటల్స్ సహ యజమాని జీఎంఆర్ గ్రూప్ అతడికి హామీ ఇచ్చినట్లు సమాచారం. వేలంలో అతడిని తీసుకుంటుందని కథనాలు వస్తున్నాయి. తమ వద్దనున్న రూ.73 కోట్లలో ఎక్కువ మొత్తం శ్రేయస్ కోసం పెట్టేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. గత సీజన్‌లో అతడు కోల్‌కతాను ఛాంపియన్‌గా నిలిపాడు. అయితే.. ఆ ఆటగాడికి, ఫ్రాంచైజీకి మధ్య పరస్పర ఒప్పందం కుదరలేదని కేకేఆర్ సీఈవో వెంకీ మైసూర్ వెల్లడించారు. తొలి రిటెన్షన్‌గా తాము అనుకున్నప్పటికీ అది సాధ్యపడలేదని పేర్కొన్నారు. వేలంలోకి వెళ్లేందుకే శ్రేయస్ నిర్ణయించుకున్నట్లు వెంకీ మైసూర్ తెలిపారు.కాగా.. ఐపీఎల్ రిటెన్షన్‌లో ముగ్గురు సారథులు మెగా వేలంలోకి రానున్నారు. వారిలో రిషభ్ పంత్ కూడా ఉన్నాడు. అతడిని పక్కనపెట్టేందుకు గల కారణాలు ఏంటో సరైన కారణాలు తెలియడం లేదు. ఈక్రమంలోనే దిల్లీ సారథిగా శ్రేయస్‌ను తీసుకొనేందుకు జీఎంఆర్ గ్రూప్ ఆసక్తి కనబరుస్తోంది. గతంలోనూ అతడు ఆ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన సంగతి తెలిసిందే.

## రెండో రోజు ముగిసిన ఆట.. పట్టు బిగించిన టీమ్ఇండియా



వాంఖడే వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న మూడో టెస్టులో భారత్ పట్టుబిగించింది. తొలి ఇన్నింగ్స్‌లో 86/4 స్కోరుతో రెండో రోజు ఆటను కొనసాగించిన భారత్..263 పరుగులకు ఆలౌటైంది. శుభ్‌మన్ గిల్ (90బీ 146 బంతుల్లో), రిషభ్ పంత్ (60బీ 59 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. వాషింగ్టన్ సుందర్ (38ి) రాణించాడు. ఈ క్రమంలోనే భారత్ 28 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని సాధించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించిన న్యూజిలాండ్.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 9 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. ప్రస్తుతం కివీస్ 143 పరుగుల ఆధిక్యంలో ఉంది. విల్ యంగ్ (51బీ100 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ శతకంతో మెరవగా.. మిగతా బ్యాటర్లు పెద్ద స్కోర్లు చేయలేదు. మ్యాట్ హెన్రీ (10) తొమ్మిదో వికెట్‌గా వెనుదిరగ్గా.. అజాజ్ పటేల్ (7 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా 4, అశ్విన్ 3, ఆకాశ్ దీప్, వాషింగ్టన్ సుందర్ ఒక్కో వికెట్ పడగొట్టారు.సెకండ్ ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే భారత పేసర్ ఆకాశ్ దీప్ న్యూజిలాండ్‌కు షాక్ ఇచ్చాడు. అతడు అద్భుతమైన ఇన్‌స్వింగర్‌తో టామ్ లేథమ్ (1)ని క్లీన్‌బౌల్డ్ చేశాడు. నిలకడగా ఆడిన మరో ఓపెనర్ డేవాన్ కాన్వే (22).. సుందర్ బౌలింగ్‌లో గిల్‌కు చిక్కాడు. తర్వాతి ఓవర్‌లోనే రచిన్ రవీంద్ర (4)ను అశ్విన్ వెనక్కి పంపాడు. అనంతరం విల్ యంగ్, డారిల్ మిచెల్ (21) నిలకడగా ఆడి అర్ధ శతక భాగస్వామ్యం నెలకొల్పారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని జడేజా విడగొట్టాడు. మిచెల్ భారీ షాట్‌గా గాల్లోకి లేచిన బంతిని అశ్విన్ పరుగెత్తుకుంటూ అద్భుతంగా ఒడిసిపట్టాడు. కాసేపటికే బ్లండెల్ (4)ని జడేజా పెవిలియన్‌కు చేర్చాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన గ్లెన్ ఫిలిప్స్ (26బీ 14 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. ఒకే ఓవర్‌లో రెండు సిక్స్‌లు బాదిన ఫిలిప్స్‌ను అశ్విన్ బోల్తా కొట్టించాడు. జడ్డూ బౌలింగ్‌లో ఇష్ సోధి (8).. షార్ట్ కవర్‌లో ఉన్న కోహ్లీకి చిక్కాడు. ఒంటరి పోరాటం చేసిన విల్ యంగ్ అశ్విన్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు.తొలి ఇన్నింగ్స్‌లో భారత ఆటగాళ్లలో కోహ్లీ (4), జడేజా (14), సర్ఫరాజ్ ఖాన్ (0) నిరాశపర్చగా.. యశస్వి జైస్వాల్ (30), రోహిత్ శర్మ (18) పరుగులు చేశారు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో కివీస్ 235 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే.

## ఆధునిక టెస్ట్ క్రికెట్‌లో రిషబ్ పంత్ అత్యంత విలువైన ఆటగాడు: ఆకాశ్ చోప్రా



టీమ్ఇండియా యువ వికెట్‌కీపర్ రిషభ్ పంత్‌పై భారత మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా ప్రశంసల వర్షం కురిపించాడు. పంత్ ఆధునిక టెస్టు క్రికెట్‌లో అత్యంత విలువైన ఆటగాడని పేర్కొన్నాడు.సుదీర్ఘ ఫార్మాట్‌లో పంత్ దూకుడుగా ఆడుతూ అభిమానులను అలరిస్తున్న సంగతి తెలిసిందే. ముంబయి వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో పంత్ (60బీ 59 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఆకట్టుకున్నాడు. అతడు 36 బంతుల్లోనే అర్ధ శతకం బాదడం విశేషం. ఈ క్రమంలోనే టెస్టుల్లో కివీస్‌పై తక్కువ బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన ఆటగాడిగా రికార్డు సాధించాడు. తొలి ఇన్నింగ్స్‌లో టీమ్ఇండియా 263 పరుగులకు ఆలౌటైంది.”ఆధునిక టెస్టు క్రికెట్‌లో రిషభ్ పంత్ అత్యంత విలువైన ఆటగాడని నేను నమ్ముతున్నాను. అతను భారత్‌కే కాదు ప్రపంచ టెస్టు క్రికెట్‌కు విలువైన ఆటగాడు. బజ్‌బాల్‌ను మర్చిపోదాం. పంత్ ఆడుతున్న నిలకడను చూడండి. తన ఆటతీరుతో అభిమానులను అలరిస్తూ టెస్ట్ క్రికెట్‌కు ఎంతో విలువను జోడిస్తున్నాడు. బ్యాటింగ్ చేసేటప్పుడు పంత్ చాలా స్పష్టమైన ఆలోచనతో ఉంటాడు. అతను బంతిని చూసి పూర్తి విశ్వాసంతో బలంగా బాదుతాడు. రిషభ్ పంత్ వీరేంద్ర సెహ్వాగ్ లాంటి వాడు. సెహ్వాగ్ ఆఫ్ స్పిన్నర్ల బౌలింగ్‌లో చెలరేగి ఆడేవాడు. ఇప్పుడు పంత్ లెగ్ స్పిన్నర్ల బౌలింగ్‌లో అదే విధంగా ఆడుతున్నాడు. అతను లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌ను ఎదుర్కొనే సమయంలో మైదానం చిన్నదా? పెద్దదా అనే సంబంధం లేకుండా బంతిని స్టేడియం బయటికి పంపిస్తాడు” అని ఆకాశ్ చోప్రా వివరించాడు.




తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
ఆదివారం 03 నవంబర్ - 2024 | పేజీలు : 4

# ధాన్యం కొలుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో తక్షణమే ప్రారంభించాలి

## - ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ నవంబర్ 2 :** జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో తక్షణమే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ధాన్యం సేకరణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమ-ర్థవంతంగా ధాన్యం సేకరణ జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని గుర్తు చేశారు. సన్నరకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించా లని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ధాన్యం శుభ్రపరిచే ప్యాడీ క్లీనర్లు, క్యాలిపర్స్ ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన సమకూర్చాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం ధాన్యంతో కలువకుండా చూడాలని, సన్న రకం కొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ దొడ్డు రకం ధాన్యం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తాలు పేరుతొ రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలలో కోతలు అమలు చేయకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాతే కాంటా చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం కలుగకుండా పకడ్బందీ చర్యలు






చేపట్టాలని మంత్రి సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చేలా వారికి అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్రపరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్లను ముందస్తుగానే గుర్తించాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు వీలుగా ప్రత్యేక ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటల్లోపు చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ, జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ కోసం, అవసరమైన అన్ని ప్రాంతాలలో రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు ప్రక్రియ కూడా ప్రారంభం అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ డీఎం,డీసీఓ,జిల్లా మార్కెటింగ్ అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల హాస్టల్ మెస్ ఛార్జీలు పెంచడంపై కృష్ణయ్య హర్షం

**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు. హాస్టల్ మెస్ ఛార్జీలను రూ.3 వేలు పెంచాలని తాము డిమాండ్ చేసినప్పటికీ... రూ.2 వేలు చేస్తారని భావించామని, కానీ రూ.1,500 నుంచి రూ.2,100కు ప్రభుత్వం పెంచడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. హాస్టల్విద్యార్థుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఈ నిర్ణయంతో అర్థమవుతోందన్నారు. అలాగే హాస్టల్ స్టాఫ్ను పెంచడంతో పాటు మౌలిక వసతులు కల్పించడంపై దృష్టి సారించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్



చేశారు. ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. పెంచబోయే రిజర్వేషన్లకు న్యాయపరమైన చిక్కులు రాకుండా రాజ్యాంగపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పార్లమెంట్లో ప్రైవేటు బిల్లు పెట్టైనా సరే బీసీలకు రిజర్వేషన్లు పెంచాలన్నారు. బీసీలు పోరాడితేనే రాజ్యాంగబద్ధమైన హక్కులు వస్తాయన్నారు.

# యాచారం నూతన సీఐ ఏ. నరసింహ్మారావు బాధ్యతల స్వీకరణ

**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 02):** యాచారం నూతన సీఐగా ఏ. నరసింహ్మారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వెళ్లిన యాచారం సీఐ శంకర్ కుమార్ మహేశ్వరం ట్రాఫిక్ సిఐగా బదిలీ అయ్యారు. మహేశ్వరం ట్రాఫిక్ సిఐ గా విధులు నిర్వహిస్తున్న నరసింహ్మారావును యాచారం సీఐగా నియమితులయ్యారు. ఆయనకు కొంతకాలం హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ మేడిపల్లి సీఐగా పనిచేసిన అనుభవం ఉన్నందున ఉన్నత అధికారులు యాచారం బదిలీ చేయడంతో బాధ్యతలు స్వీకరించడం గమనార్హం.




# సర్వేతో పిల్లల చదువు సాగేదెలా ?



**యాచారం శాసనసభ న్యూస్ (నవంబర్ 02 ) :** ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను కులగణన సర్వేకు వినియోగించడం వలన విద్యార్థుల చదువుకు ఆటంకం ఏర్పడుతుందని ఎస్టీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పుట్టపాక ప్రవీణ్ కుమార్, సత్తు పాండురంగారెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్నం వరకే పాఠశాలలు నడిపి విద్యార్థులను వదిలి వేయడం వలన తల్లిదండ్రులలో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం సన్నగిల్లే ప్రమాదం ఉందని వారు అన్నారు. రాష్ట్రంలో సుమారు 48,229 మంది ఉపాధ్యాయులు నవంబర్ నెల మొత్తం సర్వేలో పాల్గొనడం వలన చదువులు ఏ విదంగా సాగుతాయని వారు ప్రశ్నించారు. అంతే కాకుండా ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులను వయోజన విద్యకు ఉపయోగిస్తున్నారని వారు తెలిపారు. ఉపాధ్యాయులను విద్యా భోదనకు తప్ప ఇతర అవసరాలకు ఉపయోగించకూడదని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. జూన్, జులై నెలలో అడ్మిషన్ లు, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులతో కాలం గడిచిపోయిందని, అక్టోబర్ నెల దసరా, దీపావళి మరియు పరీక్షలతో గడిచిపోయిందని వారు అన్నారు. నవంబర్ నెల మొత్తం కులగణనకు వెళ్తే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఏవిధంగా అందుతుందని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే ఉపాధ్యాయులను కులగణన, వయోజన విద్యా కార్యక్రమ విధుల నుండి మినహాయించి ఇతర సిబ్బందికి కేటాయించాలని లేదా సెలవులో సర్వే నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.

# నియోజకవర్గ ప్రజలు కులగణనకు సిద్ధం కావాలి

- అన్ని వర్గాలకు సమన్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం.
- ప్రజలు సర్వే అధికారులకు సహకరించాలి.
- ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులకు మర్రి నిరంజన్ రెడ్డి పిలుపు



**ఆదిభట్ల, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 2 :** తెలంగాణలో ఆర్థిక, సామాజిక అసమానతలు తొలగించేందుకు సీఎం రేవంత్ రెడ్డి తలపెట్టిన కులగణన సర్వేకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూర్తిగా అధికార యంత్రాంగానికి సహకరించాలని మర్రి నిరంజన్ రెడ్డి కోరారు. ఈనెల 6 నుంచి ప్రారంభం కానున్న కుల గణన సర్వే 30 నాటికి పూర్తి చేసి దేశానికి ఆదర్శంగా నిలుస్తామని టీపీసీసీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ అభివృద్ధి ఫలాలు పేద వర్గాలకు అందేలా రాజ్యాంగం ప్రసాదించిన సమాన హక్కులు బడుగు బలహీన వర్గాలకు అందేలా కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ చెప్పినట్టు అన్ని వర్గాలకు సమ న్యాయం జరగాలంటే కుల గణన సర్వే అవసరమని మర్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో చేపట్టబోయే ఈ సర్వేపై విపక్షాలు అనవసర రాద్ధాంతం చేయకుండా మేధావులు, సామాజిక వేత్తలు, కుల సంఘాల పెద్దలు సహకరించి అమూల్యమైన సలహాలు ఇవ్వాలని మర్రి కోరారు. భారతదేశం సూపర్ పవర్ కావాలంటే కుల,మతాలకు అతీతంగా మనందరం కలిసి మెలిసి ఉండాలి. కాబట్టి బీసీ కులగణన లో అందరూ కూడా భాగస్వామ్యం అయ్యి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని మరి నిరంజన్ రెడ్డి కోరారు.

# కేజీబీవీ లో స్కావెంజర్ సిబ్బంది పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలి

## ఏడవ తరగతి పాసై ఉండాలి ప్రిన్సిపల్, జి అరుణ శ్రీ



**యాచారం శాసనసభ న్యూస్( నవంబర్ 02) :** యాచారం మండల పరిధిలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బోధ నేతర (స్కావెంజర్) సిబ్బంది పోస్ట్ కు ఔట్సోర్సింగ్ బర్త్ చేయుటకు ఆసక్తి గలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభ్యర్థుల నుండి ఈ నెల 5 నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవి ప్రిన్సిపల్ జి అరుణశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కనీసం ఏడవ తరగతి పాస్ అయి ఉండాలని సూచించారు. ఆసక్తి కలిగిన వారు నేరుగా కేజీబీవీ పాఠశాలకు వచ్చి దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

# డిసెంబర్ 2న మిర్యాలగూడలో జరిగే బహిరంగ సభ జయప్రదం చేయండి



**చండూర్ నవంబర్ 2 (శాసనసభ న్యూస్):** డిసెంబర్ 2,3,4, తేదీలో మిర్యాలగూడలో జరిగే సిపిఐ(ఎం ) బహిరంగ సభ ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం మున్సిపల్ కేంద్రంలో ముద్రించిన బహిరంగ సభ కరపత్రాన్ని వారు విడుదల చేసి మాట్లాడారు నల్గొండ జిల్లాను సస్యశ్యామల చేసే శ్రీశైలం సొరంగం మార్గం, గండి ఎత్తిపోతల పథకాలకు ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించకపోవడం వలన పనులు నత్తనడకన కొనసాగుతున్నాయన్నారు. ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం పనులు పూర్తి కాలేదు అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా దీవాలి తీయించాయన్నారు. విద్య, వైద్యం సామాన్యులకు అందని ద్రాక్ష లాగా మారింది అన్నారు. ఆర్థిక అసమానతలు పెద్ద ఎత్తున పెరియాయి అన్నారు. నిరుద్యోగం,అవినీతి, ధరలు విలయ తాండవం చేస్తున్నాయన్నారు. గత ప్రభుత్వాలతో పోరాడి సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అంబానీ ఆదోని లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మేస్తుందని విమర్శించారు. 20వేల మందితో, రెండు వేల మంది హెడ్సెట్‌తో,వెయ్యి మంది రెడ్ సారీతో, కోలాటాలాటలు,నృత్యం ఆటపాటలతో భారీగా ర్యాలీతో బహిరంగ సభ జరునట్లు తెలిపారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర పార్లమెంట్లో చట్టం చేయాలని, మహిళలపై దాడులు,అత్యాచారాలు అరికట్టాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు వెంటనే పరిష్కరించాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని, డిపిఆర్ ను ఆమోదించాలని, ప్రభుత్వ శాఖలో వివిధ రంగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, ఉద్యోగ జాబ్ క్యాలెండర్ ఏర్పాటు చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగ భృతి చెల్లించాలని పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, చండూర్ మండల కార్యదర్శి జరీపోతుల ధనంజయ, మోగదాల వెంకటేశం, చిట్టి మల్ల లింగయ్య, దుబ్బాక సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# నూజివీడు సీడ్స్ వారి పుష్కల్ తో దిగుబడి పుష్కలం





**చండూర్ నవంబర్ 2 (శాసనసభ న్యూస్) :** మునుగోడు మండలము కచలపురం గ్రామానికి చెందిన గురిజ ముత్తయ్య అనే ఆదర్శ రైతు సాగుచేసిన నూజివీడు సీడ్స్ వారి పుష్కాల్ వరి పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది టి.ఎస్.ఎల్. సైదులు మాట్లాడుతు గత 50 ఎండ్లకుపైగా రైతులకు నాణ్యమైన మరియు ఆధునిక పద్ధతిలో విత్తనాలు అందిస్తున్నారు తద్వార ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతున్నాయి అన్నారు. అందులో భాగంగా వచ్చిన పుష్కల్ 9153 రకం మంచి ఫలితాలు ఇస్తుందన్నారు అగ్గి తెగులు సమర్థవంతంగా తట్టుకుంటుదన్నారు. ప్రతీ కంకిలో అధిక గింజలు ఉండడంతో దిగుబడి కూడ అధికం గా వస్తుంది అన్నారు. వానాకాలం, యసంగి రెండు పంటలకు అనుకూలం ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాలనుండి వచ్చిన రైతులు సంతోషం వ్యక్తంచేసిన స్థానిక డీలర్స్ మాట్లాడుతు ఖర్చు తక్కువ దిగుబడి అధికం అన్నారు. నూజివీడు ప్రతినిధి ఎమ్.డి.ఓ.నరసింహ పాల్గొన్నారు .

# కులగణన, ఇంటింటి సమగ్ర సర్వేపై విస్తృతస్థాయి సమావేశం

- బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రేస్ పార్టీ ముందుంటుంది.
- సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వేలో కార్యకర్తలు భాగస్వామ్యం అవ్వాలి.
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి.





**శంషాబాద్, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 2 :** రంగారెడ్డి జిల్లా కాంగ్రేస్ పార్టీ ఆద్వర్యంలో శంషాబాద్ లోని పద్మావతి గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణన, ఇంటింటి కుటుంబ సర్వేపై జరిగిన విస్తృత స్థాయి సమావేశానికి శనివారం నాడు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరవడం జరిగింది. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కులగణన, ఇంటింటికి కుటుంబ సమగ్ర సర్వే పై సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 6తేదీ నుండి జరగబోయే కులగనన కుటుంబ సమగ్ర సర్వే కు ఇంటికి వచ్చే అధికారులకు ప్రజలందరూ వివరాలు తెలియజేసి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. 2023 నవంబర్ 10న రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమక్షంలో కామారెడ్డి బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించిందని గుర్తుచేశారు. ఆ హామీ మేరకు ఫిబ్రవరి 4వ తేదీన రాష్ట్రంలో 'ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే' చేపట్టాలని కేబినెట్ తీర్మానించిందని తెలిపారు.రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు, ఎస్సీ, ఎస్టీ, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ ఆవకాశాలను ప్లాన్ చేసి అమలు చేయడానికి ఈ ఏడాది ఫిబ్రవరి 16న శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానించినట్టు చెప్పారు. 85,000 మంది ఎన్యూమరేటర్లు, ప్రతి 10 మంది ఎన్యూమరేటర్లకు ఒక పరిశీలకుడిగా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల పర్యవేక్షణలో నవంబర్ 30 లోపు కులగణన పూర్తి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నన్నది ఎమ్మెల్యే చెప్పారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం జరుగుతున్న ఈ సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ప్రతి తెలంగాణ బిడ్డ ఈ సర్వేలో భాగస్వాములై సహరించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే విస్తృత స్థాయి సమావేశంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి తీగల అనిత రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి , చల్ల నరసింహ్మారెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,




గ్రంధాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఓ బి సి చైర్మన్ సుబ్బారి పాండు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఓ బి సి ప్రధాన కార్యదర్శి పోలమోని రామలింగం, మాల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతగోని శ్రీకాంత్, జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇండియా లిటరసీ ఇంప్లిమెంటేషన్ ప్రోగ్రాం ( ఎన్ ఐ ఎల్ పి) పై సమీక్షా సమావేశం

**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ నవంబర్ 2 :** విద్యాశాఖ డైరెక్టర్ నర్సింహ్మా రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రామ్ (ఎన్ ఐ ఎల్ పి) ఇంప్లిమెంటేషన్ పై శనివారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ డైరెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత సంవత్సరంలో 4 లక్షల మంది నిరక్షరాస్యులున్నారని, ఇప్పుడు 8 లక్షల 30 వేల మంది నిరక్షరాస్యులున్నారని తెలిపారు. 15 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. ఒక్కో వలంటీరికి ఐదుగురు చొప్పున నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి చర్యలు చేపట్టాలన్నరు. అక్షరాస్యులను తయారు చేయడానికి వాలంటరీలను 7వ తరగతి నుండి 9వ తరగితి పాఠశాల విద్యార్థిని విద్యార్థులను వాలంటరీలుగా ఏర్పాటు చేసుకోవాలన్నారు.అంతే కాకుండా ఇంటర్, డిగ్రీ, అంగన్వాడీ టీచర్లను, మహిళా సంఘాల సభ్యులను, ప్రైవేట్ టీచర్లను, ఆసక్తి ఉన్న విద్యవంతులను గుర్తించి వారితో అక్షరాస్యతను పెంచే దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా నుండి అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్ మాట్లాడుతూ 2011 సెన్సస్ ప్రకారం 71.95 శాతం అక్షరాస్యత ఉందన్నారు. అందులో 78.94 శాతం పురుషులు, 64.63 శాతం మహిళలు ఉన్నారని తెలిపారు. జిల్లాకు నిర్ధేశించిన లక్ష్యం 49852 కేటాయించారని తెలిపారు. దీనికి సంబంధించి మండంలోని యంఇఓలు, యంపిడిఓలు, మహిళా సంఘాలు ఈ నెల చివరిలోపు డేటాను సేకరిస్తారని తెలిపారు. జిల్లా అధికారులతో కూడిన కమీటలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాగే డివిజన్ ల వారిగా, మండలాల వారిగా కమీటీలను వేయడం జరుగుతుందని తెలిపారు. అబ్దులాపూర్ మెట్ మండలంలోని 14 గ్రామ పంచాయతీలో ఇప్పటికే మ్యాచింగ్, బ్యాచింగ్ చేయడం పూర్తియిందని, 2341 నిరక్షరాస్యులు ఉన్నారని వారికి 263 వాలంటరీను ఏర్పాటు చేయుటకు గుర్తించడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్ ఓ సంగీత, జిల్లా విద్యాధికారి సుశిందర్ రావు, డిపిఓ సురేష్ మోహన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మాల్ వ్యవసాయ మార్కెట్ లో కమర్షియల్ అద్దె షాపుల కొరకై బహిరంగ వేలం





**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 2 :** వెంకటేశ్వర నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ముందు భాగంలో గల 14 కమర్షియల్ షాపులు, మార్కెట్ యార్డు లోపల గల 25 కూరగాయల షాపుల కిరాయి ప్రాతిపదికన కేటాయించుటకు గాను పద్మావతి ప్రాంతీయ ఉపసంచారకులు మార్కెటింగ్ శాఖ వరంగల్ వారి ఆధ్వర్యంలో శనివారం నాడు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరిగినది. కిరాయి గరిష్టంగా 13200 కనిష్టంగా 5100 కిరాయి వేళ పాట ద్వారా నిర్ధారించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డి. ఛాయా దేవి జిల్లా మార్కెటింగ్ అధికారి నల్గొండ, వెంకటేశ్వర నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, పాలకవర్గ సభ్యులు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొనడం జరిగినది.

# సి.ఎమ్. రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ - భీమనపల్లి సైదులు

**చండూర్ నవంబర్ 2 (శాసనసభ న్యూస్) :** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. మునుగోడు ఎమ్మెల్యే వ్యక్తిగత క్యాంప్ ఆఫీస్ లో ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా కల్వకుంట్ల గ్రామానికి చెందిన మట్టిపల్లి లలిత వైఫ్ ఆఫ్ లింగస్వామి కి 60,000/- రూపాయలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల పార్టీ అధ్యక్షుడు బీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, కుంభం యాదగిరి రెడ్డి, బొందు రవి, ఇరుగుదిండ్ల బిక్షం, రావుల గోపాల్,అభర్గోని యాదయ్య,చీకూరు యాదగిరి,మట్టిపల్లి శంకర్, తీగల స్వామి, వరికుప్పల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.





# జారండ్ ఎన్నికల్లో డిప్యూటీ సీఎం భట్టి బిజీ బిజీ

**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** ఈ దేశంలో, జారండ్ రాష్ట్రంలో రాజ్యాంగ పరిరక్షణకు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి అభ్యర్థుల గెలుపు అనివార్యమని ఏఐసిసి సీనియర్ పరిశీలకుడు, స్టార్ క్యాంపెనర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన జారండ్ రాష్ట్రంలోని రామ్ గడ్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. శనివారం రాంఘడ్ నియోజకవర్గంలోని దుల్మి, చిత్తార్పూర్, గోలాస్ బ్లాక్ లలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇంటింటి ప్రచారం ,బూత్ లెవల్ మీటింగ్స్ ఏర్పాటు,సోషల్ మీడియా ప్రచారం వంటి అంశాలపై స్థానిక బ్లాక్ కాంగ్రెస్ నేతలకు సలహాలు, సూచనలు ఇచ్చారు. రాంఘడ్ అసెంబ్లీ నియోకవర్గ నుండి కాంగ్రెస్ అభ్యర్థి మమతా దేవి నీ అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ, న్యాయ, భావ ప్రకటన, అంతస్తుల్లోనూ అవకాశాల్లోనూ సమానత్వం ఉండాలని రాజ్యాంగాన్ని రచించుకొని శాసనంగా రూపొందించుకున్నామని ఆ లక్ష్యం అందరికీ అందాలంటే ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి అభ్యర్థుల గెలుపు కీలకమని పార్టీ నేతలకు సూచించారు. గత మూడు రోజులుగా డిప్యూటీ సీఎం ఝూరండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో బిజీబిజీగా గడిపారు. మొదటిరోజు స్థానిక పిసిసి నేతల తో సమావేశమై రామ్ గడ్, బొకారో నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించారు. స్థానిక డిసిసి అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ నేతలతో సమావేశాలు




నిర్వహించారు. రెండో రోజు రాంచీలో %ఖఅఎఎ% జనరల్ సెక్రెటరీ కేసి వేణుగోపాల్ తో కలిసి జారండ్ రాష్ట్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతలు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సమావేశం అనంతరం కాంగ్రెస్ కూటమి మేనిఫెస్టో పై కెసి వేణుగోపాల్ తో పాటు స్థానిక నేతలతో కలిసి కసరత్తు చేశారు. శనివారం రామ్ గాడ్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని దుల్మీ, చిత్తర్ పూర్, గోలాస్ బ్లాక్ లో పర్యటించి స్థానిక నేతలకు ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం తో పాటు ఏఐసీసీ మెంబర్ సుధాకర్ రెడ్డి,మైనారిటీ సెల్ అధ్యక్షులు తారిఖ్ అన్వర్, కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు షాజాద్ అన్వర్,రాంఘర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బజరంగ్ మహతో, జిల్లా అధ్యక్షుడు మున్నా పాశ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొడ్డటి మధు యాదవ్



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 2 :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కాలేదని మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ అన్నందుకు, ట్విట్టర్ వేదికగా మోడీని హేళన చేస్తూ రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా మాట్లాడిన తీరుకు విలేకరుల సమావేశంలో శనివారం నాడు బీజేవైఎం కార్యవర్గ సభ్యులు గొడ్డటి మధు యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2023 డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మీరు ఇచ్చిన హామీల్లో రైతు భరోసా ఎకరానికి 7500 రూపాయలు ఎక్కడ, వానాకాలంలో అసలు మీరు రైతు భరోసా వేశారా, మీరు వచ్చిన 10 నెలల్లో చనిపోయిన రైతులకు ఎంత మందికి రైతు భీమ 5 లక్షల రూపాయలు అందించారని ఆరోపించారు. ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని, మీపాలనలో ఎంత మంది మహిళలకు మీరు ప్రతి నెల 2500 అకౌంట్ లలో వేసారో తెలియజేయాలన్నారు. రైతు రు-ణమాఫీ పేరిట ఎంతోమంది రైతులకు 2 లక్షల రూపాయల లోపు వున్నా కానీ 40 శాతం మందికి ఇప్పటికీ రుణమాఫీ కాలేదు, కళ్యాణ లక్ష్మి పథకం కింద ప్రతి ఆడబిడ్డకు ఒక లక్ష నూట పదహారు రూపాయతోపాటు తులం బంగారం అంటిరి ఎంతమంది ఆడబిడ్డలకు తులం బంగారం ఇచ్చారు. వృద్యాప్య, వితంతు పెన్షన్ 2016 నుండి 4016 అని, వికలాంగులకు 4016 నుండి 6016 పెన్షన్ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పెంచుతామని పెన్షన్ దారుల నోట్లో మట్టి కొడితివి, డిగ్రీ పూర్తి అయ్యి చదువుకునే ప్రతి ఆడబిడ్డకు స్కూటీ ఇస్త అంటివి ఎంతమంది ఆడబిడ్డలకు స్కూటీలు ఇచ్చావు. ఇలా చెప్పుకుంటే పోతే మీ ఆరు గ్యారేంటిలలో అమలు కాని 36 గ్యారేంటీలు వున్నాయి. 10 నెలలోనే మీ కాంగ్రెస్ పార్టీ రాక్షసపాలనను తలపిస్తుందన్నారు. అయ్యా రేవంత్ రెడ్డి మీరు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఇప్పుడు మీరు ఆ విషయం మీకు ఇంకా గుర్తులేదనుకుంట ఇంక టి పి సి సి అధ్యక్షుడు లాగ భాష మార్చకుండా ప్రధానమంత్రి అనే గౌరవం లేకుండా మోడీపై వ్యంగ్యాస్త్రాలు ప్రయోగిస్తున్నారు. మొదట మీరు ఇచ్చిన 36 హామీలలో వున్న ఆరు గ్యారెంటీలను పూర్తి చేయడంలో మీదృష్టిని పెట్టాలని, ప్రధానమంత్రి మోడీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని గొడ్డటి మధు యాదవ్ డిమాండ్ చేశారు.

# తెలంగాణ కుంభమేళా.. మేడారం మినీ జాతర తేదీలు ఖరారు

**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజన జాతర, తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క, సారలమ్మ మినీ జాతర తేదీలు ఖరారయ్యాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో మేడారంలో 2025 ఫిబ్రవరి 12న మినీ జాతర నిర్వహించనున్నారు. ఆ రోజు నుంచి నాలుగు రోజులపాటు మేడారం మినీ జాతర జరగనుంది. ఈ మే-రకు అక్టోబర్ 26న సమావేశమైన మేడారం పూజారులు.. మినీ జాతర తేదీలను వెల్లడించారు. జాతరకు సంబంధించిన పూర్తి ఏర్పాట్లు ప్రారభించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులను మేడారం పూజారుల సంఘం కోరింది.



# కురుపాటి గణేష్ మాతృమూర్తి నాశమ్మ ద్వితీయ వర్ధంతి

**చండూరు, శాసనసభ న్యూస్ నవంబర్ 2 :** నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కురుపాటి గణేష్ మాతృమూర్తి నాశమ్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగా చండూరు మండలం గుండ్రపల్లి తన స్వగృహంలో శనివారం నాడు ఆయన మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి మాతృమూర్తి పై ఉన్న అమితమైన ప్రేమతో కుటుంబ సభ్యులందరితో కలిసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ మా అమ్మగారు పరమపదించి రెండో సంవత్సరంసందర్భంగా శనివారం ద్వితీయ వర్ధంతి జరుపుకున్నామని జన్మనిచ్చిన మా తల్లి భగవంతుని ఆశీస్సులతోనే స్వర్గంలో ఉండాలని నిత్యం ఇలాగే మా అమ్మ చల్లని దీవెనలు మాపై ఉండాలని ఆయన వేడుకున్నారు.

